ఆర్మీరిక్రూట్‌మెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలని వినతి



వివరాలు 4లో..

# బలగం TV

BALAGAM

నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ గురువారం, 13 ఆగస్టు-2026 balagamtv100@gmail.com పేజీలు-8

తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి



వివరాలు 4లో..

## నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు



- వాటాల్లో బిఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం
- అసత్యాలను ప్రచారం చేయడం అలవాటు చేసుకున్న కెటిఆర్
- సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

మిగతా 2లో..

## మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

- ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోడీ



మిగతా 2లో..

## ముంబైలో విరిగిపడ్డ కొండచరియలు

- ఇద్దరు వ్యక్తులు మృతి...శిథిలా కింద చిక్కున్న పలువురు



మిగతా 2లో..

# డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

- మిల్లర్ల బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం
- డిఫాల్లర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి
- పౌరసరఫరాల శాఖ సమీక్షలో సిఎం రేవంత్



హైదరాబాద్,ఆగస్ట్12 : సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చ రించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి

మిగతా 3లో..

## మాజీ జడ్జి యశ్వంత్ వర్మ దోషిగా తేల్చిన కమిటీ



- పార్లమెంటరీ కమిటీ ప్యానల్ విచారణలో సంచలన విషయాలు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 12: ఇంట్లో భారీగా నోట్ల కట్టలు లభించిన కేసులో ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి యశ్వంత్ వర్మ దోషిగా తేలారు. అతడిపై మోపిన అభియోగాలు అన్నీ నిజమేనని లోక్ సభ ప్యానెల్ నిర్ధరించింది. అయితే, ఈ విషయంలో అతడిపై ఏ చర్యలు తీసుకుంటారనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి, రిటైర్డ్ జస్టిస్ యశ్వంత్ వర్మ ఢిల్లీలోని 30 తుగ్లక్ రోడ్డులోని ప్రభుత్వ భవనాల్లో నివాసం ఉంటున్నాడు. గత ఏడాది మార్చి 14-15 తేదీల మధ్య అతడి ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి వెళ్లి మంటలను ఆర్పేశారు. ఈ ఘటనకు సంబంధించి అప్పట్లో కొన్ని ఫొటోలు బయటపడ్డాయి. సంచలన విషయాలు వెలుగు చూశాయి. అగ్నిప్రమాదం జరిగిన యశ్వంత్ వర్మ ఇంట్లో భారీగా నోట్ల కట్టలున్నాయి. ఇంటి స్టోర్

మిగతా 3లో..

## టాటా సన్స్ ఛైర్మన్ పదవికి చంద్రశేఖరన్ రాజీనామా



- ఆరు నెలల ముందే తప్పకున్న చంద్రశేఖరన్

మిగతా 3లో..

## రేవంత్ సోదరుల భూ కుంభకోణం నిజం

మేం టి హబ్‌ను తెస్తే..వారు అనుముల హబ్స్‌తో దోపిడీ

మరోమారు ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్, ఆగస్టు 12: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్‌లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కాలని తాము కష్టపడి టి హబ్‌'ను నిర్మిస్తే...

మిగతా 3లో..

## నేత కార్మికుడి హత్య దుర్మార్గపు చర్య

- రాజకీయ కక్షల కోసం సామాన్యుడిని చంపేస్తారా
- కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలి
- అసలు హంతకులను పట్టుకుని శిక్షించాలి
- వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించిన కెటిఆర్



మిగతా 2లో..

## విద్యార్థుల ఆందోళనలపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధం



- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అమిత్ షా లేఖ

మిగతా 3లో..

## మహారాష్ట్ర సిఎస్‌తో సంజయ్ జాజు భేటీ



- తెలంగాణ అభివృద్ధి తదితర అంశాలపై చర్చ

హైదరాబాద్,ఆగస్ట్12 : తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు బుధవారం ముంబైలో మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగర్వాల్‌ను మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రంలో కొనసా గుతున్న అభివృద్ధి ప్రగతి, 'రైజింగ్ తెలంగాణ?2047' విజన్ తదితర అంశాలను వివరించారు. తెలంగాణ- మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఉన్న సత్సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, పర స్పర సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను

మిగతా 3లో..

## చర్చకు తానెప్పుడూ సిద్ధమే

చర్చ లేకుండా చేస్తున్నదే విపక్షం

హోంమంత్రి అమిత్ షా స్పష్టీకరణ



న్యూఢిల్లీ,ఆగస్ట్12 : పార్లమెంట్‌లో చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తానన్నారు. పార్లమెంటు కార్యకలాపాలకు పదేపదే అడ్డంకులు ఏర్పడుతున్న నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. ప్రతిష్టంభనకు తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని అంశాలపై చర్చించేందుకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. అయితే సభలో చర్చ జరగాలా? ఆందోళన కొనసాగాలా? అనేది ప్రతిపక్షమే నిర్ణయించుకోవాలన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలనుంచి గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు.. 24 గంటల పాటు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడానికి అందుబాటులో ఉంటానని చెప్పారు. చర్చ జరపాలని ప్రతిపక్షాలు అధికారికంగా లేఖ రాస్తే.. చర్చ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. బుధవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో అమిత్ షా మీడియాతో మాట్లాడుతూ.. 'సమావేశాలు మొదలైన నాటినుంచి పార్లమెంట్‌కు వస్తున్నాను. నా ఛాంబర్‌లో కూర్చుంటున్నాను. పార్లమెంట్ కార్యక్రమాలు సజావుగా జరగకుండా ప్రతిపక్షాలు అడ్డుకుంటుంటే.. ఎవరైనా ఏం చేస్తారు?. వాళ్లు చర్చ జరగడానికి అంగీకరించరు. దీన్ని బట్టి ఎవరు పారిపోతున్నారో ప్రజలే అర్థం చేసుకుంటారని అన్నారు. చర్చకు సిద్ధంగా ఉన్న ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ

మిగతా 3లో..

## రాజ్యసభలో 'లుంగీవాలా వ్యాఖ్యలు' కలకలం

- బీజేపీ ఎంపీ సుష్మితా దేవ్ వ్యాఖ్యలపై ఎంపీ జాన్ బ్రిట్టాస్ ఆగ్రహం

మిగతా 3లో..

## రాయదుర్గం భూదోపిడీని అడ్డుకుంటాం



- గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం : దాసోజు శ్రవణ్

మిగతా 3లో..

# ముంబై ఘాట్‌కోపర్ ప్రాంతంలో విరిగిపడ్డ కొండచరియలు

## ఇద్దరు వ్యక్తులు మృతి...శిథిలా కింద చిక్కున్న పలువురు



ముంబై,ఆగస్ట్12 : ముంబైలో భారీ వర్షాల వేళ ఘట్‌కోపర్-కుర్లా రహదారి సమీపంలోని అశోక్ నగర్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో ఆరుగురు మృతి చెందారు. పలువురు శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున చిరాగ్ నగర్‌లోని గౌషియా చాల్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రాథోడ్ మెడికల్ సమీపంలో కొండచరియలు విరిగిపడటంతో అక్కడి ఇళ్లు శిథిలాల కింద చిక్కుకున్నాయి. ముంబై పోలీసులు, బీఎంసీ అధికారులు ఇప్పటివరకు ఆరుగురి మృతదేహాలను వెలికితీసి సమీప ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉండొచ్చన్న అనుమానంతో సహాయక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ముంబై ÷ర్ బ్రిగేడ్, పోలీసులు, 108 అంబులెన్స్ సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్, బీఎంసీ వార్డు సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను తొలగిస్తూ ప్రాణాలతో ఉన్నవారి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటనలో ఇళ్లలో చిక్కుకున్న 18 ఏళ్ల సోహెల్ అన్సారీ, 14 ఏళ్ల మొహమ్మద్ అన్సారీలను రక్షించి సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఇద్దరికీ స్వల్ప గాయాలు కావడంతో చికిత్స అందిస్తున్నారు. ఇదిలా ఉండగా, వర్షాకాలానికి ముందే ఈ ప్రాంతంలోని పలు ఇళ్లకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడినట్లు డీసీపీ గణేశ్ షిండే చెప్పారు. ముంబై మేయర్ రీతూ తవడే, అదనపు మున్సిపల్ కమిషనర్ అవినాశ్ దాకనే.. ఘటనా స్థలాన్ని సందర్శించారు.

# మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

- ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోడీ




న్యూఢిల్లీ,ఆగస్ట్12 : భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుంది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ. వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.

# నారాయణపూర్ రిజర్వాయర్‌పై అసత్యాలు తగవు

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ విమర్శలు

కరీంనగర్,ఆగస్ట్12 : ఎల్లంపల్లి ప్రాజెక్టు, నారాయణపూర్ రిజర్వాయర్‌పై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసత్యాలు మాట్లాడుతున్నారని, ఆయన ఈ మాటలు మానుకొని నిజాలు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. గంగాధర మండలం మధురానగర్ వద్ద అసంపూర్తిగా ఉన్న నారాయణపూర్ కుడి కాలువను బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చొప్పదండి నియోజకవర్గంలోని సాగు, తాగునీటి ప్రాజెక్టులపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కనీస అవగాహన లేదని దుయ్యబట్టారు. 2004 లో నారాయణపూర్ రిజర్వాయర్‌ను వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించినా, తట్టెడు మట్టి కూడా తియ్యలేదని అన్నారు. 2014 లో కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తరువాతే 90 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మధురానగర్ వద్ద బ్రిడ్జి నిర్మాణం తో పాటు, రైల్వే లైన్ కింద బ్రిడ్జి నిర్మాణం తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలోనే పూర్తి చేశానని గుర్తు చేశారు. మంగపేట నిర్వాసితులకు రూ. 14 కోట్ల పరిహారం అందించామని తెలిపారు. నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం ఎన్నికలు రావడంతో నిలిచిపోయిందని పేర్కొన్నారు. పరిహారంపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే అక్రమ కేసులు పెట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ గుండాలతో గ్రామస్తులను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో, కాంగ్రెస్ పార్టీ హయంలో జరిగిన అభివృద్ధిపై మధురానగర్ చౌరస్తాలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంలో ప్రకటించి పరిహారం అందించాలని లేదంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయనతో గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలా గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్ రావు, నాయకులు వేముల దామోదర్, రామిడి సురేందర్, ముక్కెర మల్లేశం, బొల్లాడి శ్రీనివాస్ రెడ్డి, పడ్లూరి ఆదిమల్లు, గడ్డం స్వామి, దోమకొండ మల్లయ్య, లింగాల దుర్గయ్య, ఆకుల మధుసూదన్, తూము మల్లారెడ్డి, సముద్రాల అజయ్ ఉన్నారు.

# నేత కార్మికుడి హత్య దుర్మార్గపు చర్య

- రాజకీయ కక్షల కోసం సామాన్యుడిని చంపేస్తారా
- కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలి
- అసలు హంతకులను పట్టుకుని శిక్షించాలి
- వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించిన కెటిఆర్



రాజన్నసిరిసిల్ల,ఆగస్ట్12 : సిరిసిల్లలో హత్యకు గురైన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. వెంకటేశం మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేటీఆర్ ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీనిచ్చారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ చిన్నారి పేరు ప్రసన్న. ఐదో తరగతి చదువుతోంది. క్షుద్ర రాజకీయాలు, చిల్లర రాజకీయాల వల్ల ఈ పాప తండ్రిని కోల్పోయింది. ఎందుకు ఆమె తండ్రి చనిపోయాడు.. ఏదైనా చేసి రాజకీయ లబ్ధి పొందాలే. అవసరమైతే మనుషుల ప్రాణాలు తీసైనా సరే.. చంపేసి అయినా సరే రాజకీయంగా బద్నాం చేయాలే.. అనే ఒకే ఒక చిల్లర ప్రయత్నంలోవెంగళ వెంకటేశం మన మధ్యలో లేకుండా పోయారు. వాళ్ల భార్య, పాప, తల్లిని అనాథలను చేసి ఆయన పోయారు. రాష్ట్ర రాజకీయాల్లో 20 ఏండ్లుగా నేను కూడా ఉన్నా. ఇంకా చాలా పెద్దలు ఇక్కడ సీనియర్లు కూడా ఉన్నారు. నేను ఎన్నడూ ఇంత దిగజారుడు రాజకీయం, ఇంత దరిద్రపుగొట్టు రాజకీయం జీవితంలో కూడా చూడలేదన్నారు. మా నాన్న రాలేదు..మూడు రోజులు నేను తినలేదు అని ఆ పాప ఏడుస్తూ చెప్తుంటే మనసున్న మనిషి కళ్లల్లో నీళ్లు తిరగక మానవు. గుండె ద్రవించక మానదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని రాజకీయంగా ఎదుర్కోవాలి అనుకుంటే ఎన్నికల్లో తలపడొచ్చు? లేదా నాయకులతో విమర్శలు చేయొచ్చు. మీరు ఇప్పటికే చేస్తున్నట్టుగా కేసులుపెట్టొచ్చు.. వేధించొచ్చు. కానీ మధ్యలో సామాన్యులను సమిధలుగా చేసి, బలిపశువులను చేసి వాళ్ల జీవితాలను ఆగం చేస్తే ఏమొస్తదని కాంగ్రెస్ పార్టీ నాయకులను అడుగుతున్నా. చనిపోయింది వెంకటేశం.. అరెస్ట్ చేసింది చోటామోటా కాంగ్రెస్ నాయకులను. కానీ ఆ చోటామోటా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం పాత్రదారులు మాత్రమే. అసలు సూత్రదారులు పెద్దవాళ్లు వెనకాల ఉన్నరు.. తప్పించుకున్నారు. కానీ మేం వదిలిపెట్టం. వెంకటేశం భార్య మమ్మల్ని అడిగింది. అన్నా న్యాయం జరిగేదాకా మాతో ఉండండి అని అడిగింది. ఇల్లుతో ఇబ్బందికరంగా ఉంది. కొత్త ఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకుల దగ్గరకుపోతే దాని కోసం నెలరోజులుగా తిప్పించుకుని ఇవాళ ఈ పరిస్థితి తెచ్చారని కేటీఆర్ మండిపడ్డారు. అందుకే నేనిప్పుడే కలెక్టర్‌తో మాట్లాడి చెప్పిన.. మీరు ఇల్లు ఇస్తరా.. ఇవ్వండి లేదా మా పార్టీ తరపున మేం ఇల్లు కట్టిస్తమనిచెప్పినం. ఇప్పుడు ఆ పాపకు 11 ఏండ్లు. ఆమె పేరు మీద రూ.3 లక్షలు పిక్స్‌డ్ డిపాజిట్ చేసినం. ఆమె 18 ఏండ్లు నిండి మేజర్ అయిన తర్వాత మెచ్యూర్ అయ్యేలా డిపాజిట్ కూడా చేశాం. ఆ పాప పదోతరగతి దాకా నేనే చదివిపిస్తానని చెప్పా. చంపి ఆత్మహత్యగా చిత్రీకరించాలనేచిల్లర ప్రయత్నం స్థానిక సిరిసిల్ల కాంగ్రెస్ నాయకత్వం చేసిందో ఇదిఎన్నటికీ కూడా క్షమించరాని నేరం. సభ్య సమాజం కూడా అసహ్యించుకునే దుర్మార్గమైన పరిస్థితని అన్నారు. దయచేసి ఈ కుటుంబానికి న్యాయంచేయాలని పోలీస్ అధికారులను కోరుతున్నానని అన్నారు. ప్రజాప్రతినిధిగా డిమాండ్ చేస్తున్నా. వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు.

# నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

- వాటాల్లో బిఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం
- అసత్యాలను ప్రచారం చేయడం అలవాటు చేసుకున్న కెటిఆర్
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఆగస్ట్12 : తెలంగాణ నీటి వాటా విషయంలో ఎక్కడా రాజీపడబోమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నీటి వాటాల్లో తెలంగాణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు. బుధవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరవుతా మని తెలిపారు. నీటీ వాటాపై బలంగా కొట్లాడు తామని పేర్కొన్నారు. అసత్యాలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మండిపడ్డారు. కేసీఆర్ ఫాం హౌస్‌లో పండిన వరికి వచ్చిన ధర ఎంతో చెప్పాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. తాము కోటిన్నర రూపాయిలకు ఇచ్చిన భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 90 లక్షలకే ఇచ్చిందని గుర్తు చేశారు. నిబంధనల మేరకే భూ కేటాయింపులు జరిగాయని ఆయన వివరించారు. 5 ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పారు. కేటీఆర్ చెబుతున్న రూ. 200 కోట్లు ఎక్కడివో చెప్పాలని నిలదీశారు. హిల్ట్ పాలసీ వల్ల హైదరాబాద్ ప్రజలకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలను భయపెట్టడం కేటీఆర్‌కు మంచిది కాదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడికి హితవు పలికారు. రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ.90 లక్షలకే కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరా కోటిన్నర లెక్కన కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఐదు ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పిన శ్రీధర్‌బాబు.. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దని కేటీఆర్‌కు మంత్రి సూచించారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్తలను భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు. తమపై ఉన్న కోపాన్ని తెలంగాణ ప్రజలపై చూపవద్దని ఆయనకు సూచించారు. బీఆర్ఎస్ గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేద పేర్కొన్నారు. అందుకే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించారని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

# విద్యార్థుల ఆందోళనలపై పార్లమెంట్‌లో చర్చకు సిద్ధం

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అమిత్ షా లేఖ

న్యూఢిల్లీ,ఆగస్ట్12 : దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పరీక్ష వివాదం, అనంతర విద్యార్థుల ఆందోళనలపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఆయన ఒక అధికారిక లేఖ రాశారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే ప్రభుత్వం తరఫున నీట్ అంశంపై చర్చకు అంగీకారం తెలిపారని అమిత్ షా తన లేఖలో గుర్తుచేశారు. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని తీవ్రంగా ఎత్తిచూపడానికి ముందే, ప్రస్తుత సమావేశాల్లోనే 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు, 2026' పై సుదీర్ఘ చర్చ జరిగిందని లేఖలో హోం మంత్రి ప్రస్తావించారు. అయితే ఆ సమయంలో ప్రతిపక్షానికి చెందిన ఏ ఎంపీ కూడా నీట్ పరీక్షల గురించి మాట్లాడలేదని, అయినప్పటికీ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మరొకసారి ఈ అంశంపై చర్చించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. నా విజ్ఞప్తి ఏమిటంటే... మీరు విపక్షాలతో చర్చించి, పరస్పర అంగీకారంతో నేటి నుంచి ఎంత సమయం, ఎన్ని గంటలు సరిపోతాయని భావిస్తే అంత సమయం కేటాయించాల్సిందిగా కోరుతు న్నాను. కేటాయిం చిన ఆ సమయంలో నేను సభలో స్వయంగా ఉండి, ఈ అంశంపై చర్చలో పాల్గొనడానికి, విపక్షాల ప్రశ్నలన్నింటికీ సమాధాన మివ్వడా నికి సిద్ధంగా ఉన్నాను.' అని అమిత్ షా తన లేఖలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో చర్చలు, సంభాషణల ద్వారానే పరిష్కారాలు లభిస్తాయి.. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య వ్యవస్థలపై తనకు అపారమైన విశ్వాసం ఉంది.. అలాగే ఈ సభ చర్చలు, సంభాషణల కోసమే ఉందనేది నా నమ్మకమని అమిత్ షా తన లేఖలో రాశారు. కాబట్టి, విపక్ష నాయకులతో చర్చించి, ఈ ముఖ్యమైన విషయంపై మంచి వాతావరణంలో చర్చ జరిగేలా చూడాలని కోరుతున్నానని అమిత్ షా పేర్కొన్నారు. తద్వారా ఈ అంశంపై అధికార, ప్రతిపక్షాలకు చెందిన గౌరవనీయ సభ్యులందరూ తమ అమూల్యమైన అభిప్రాయాలను, ఆలోచనలను సభకు సమర్పించే అవకాశం కలుగుతుందని అమిత్ షా చెప్పారు.

# టాటా సన్స్ చైర్మన్ పదవికి చంద్రశేఖరన్ రాజీనామా

న్యూఢిల్లీ, ఆగస్టు 12 : టాటా సన్స్ చైర్మన్ పదవికి ఎన్ చంద్ర శేఖరన్ రాజీనామా చేశారు. ఈ సంస్థ చైర్మన్ పదవిని తాను మరోసారి కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఆగస్టు 18వ తేదీన ఆ సంస్థ సర్వసభ్య సమావేశం జరగనుంది. అందుకు కొద్ది రోజుల ముందు చంద్రశేఖరన్ రాజీనామా చేయడం ప్రాముఖ్యత సంతరించుకుంది. టాటా గ్రూప్‌లో తాను 40 ఏళ్ల పాటు వృత్తి జీవితాన్ని పూర్తి చేసుకున్నానని తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక సంస్థకు సేవలందించడం ద్వారా సంతృప్తికరమైన అవకాశం లభించిందన్నారు. అందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత దశాబ్ద కాలంగా టాటా సన్స్‌కు నాయకత్వం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇది అపారమైన బాధ్యత అని అభివర్ణించారు. వారసత్వంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా టాటా బోర్డుకు ఆయన విజ్ఞప్తి చేశారు. 2027, ఫిబ్రవరి 20వ తేదీ వరకు ఆయన పదవి కాలం ఉంది. కానీ కొన్ని నెలల ముందే చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో టాటా సంస్థ షేర్లు దాదాపు 5 శాతం మేర పడిపోయాయి.గతంలో చంద్రశేఖరన్ టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్‌గా పని చేశారు. 2017లో టాటా సన్స్ చైర్మన్‌గా చంద్రశేఖరన్ నియమితులయ్యారు. నాటి నుంచి ఆయన అదే పదవిలో కొనసాగుతున్నారు. అయితే ఈ సంస్థ చైర్మన్‌గా చంద్రశేఖరన్‌ను మళ్లీ నియమించడంపై టాటా సన్స్, టాటా ట్రస్ట్ మధ్య వివాదం నెలకొన్నట్లు సమాచారం.

# రాయదుర్గం భూదోపిడీని అడ్డుకుంటాం

## గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం : దాసోజు శ్రవణ్

హైదరాబాద్,ఆగస్ట్12 : రాయదుర్గంలో జరుగుతున్న ఈ భూదోపిడీని అడ్డుకుని తీరుతామని దీనిమీద గవర్నర్, సీఐడీ, సీబీఐ దగ్గరికి పోతామని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. బుధవారం రాయదుర్గం మల్కం చెరువు ఎదురుగా నిర్మిస్తున్న పీఎం ఏక్తా యూనిటీ మాల్ నిర్మాణ స్థలాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు.రాయదుర్గంలో రూ.1700 కోట్ల విలువైన 7 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి పీఎం ఏక్తా మాల్ నిర్మాణం పేరుతో తన బినామీసంస్థలకు ఎలాంటి టెండర్లు లేకుండా కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఎంత పెద్ద నేరస్థుడో ఆయనకి కొమ్ము కాస్తున్న అధికారులు కూడా అంతే నేరస్థులని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు కోసం గవర్నమెంట్ రూ.200 కోట్లు లోన్ ఇచ్చింది. రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ వాళ్లకు కళ్లే కనబడటం లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బినామీ కంపెనీని నడుపుతున్నది ఐఏఎస్ జయేష్ రంజన్, ఐఎఫ్ఎస్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి అని ఆరోపించారు. ఇష్టం వచ్చినట్లు దొంగ అగ్రిమెంట్లు, టెండర్లు చేసి వేల కోట్ల రూపాయలు పందికొక్కుల లాగా దోచుకుని తింటాము అంటే కర్రు కాల్చి అధికారులకు కూడా వాతలు పెడతామన్నారు.

# చంద్రబాబు విజినరీ లీడర్

## ఎంపి కలిశెట్టితో రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ,ఆగస్ట్12 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసల జల్లు కురిపించారు. చంద్రబాబు విజనరీ లీడర్ అని.. అభివృద్ధికి అసలైన చిరునామా అంటూ కొనియాడారు. ఏ పని చేపట్టినా అద్భుతంగా చేయడం ఆయన ప్రత్యేకత అని అన్నారు. నిరంతర శ్రమ, దార్శనికత కలిగిన చంద్రబాబు.. నిజమైన అభివృద్ధికి చిరునామా అని అభివర్ణించారు. బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కుటుంబం కలిసింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్‌కు 'అమరావతి' కాఫీ టేబుల్ బుక్‌ను ఎంపీ అందజేశారు. పుస్తకంలోని ఫొటోలను ముర్ము ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగానే ఏపీ సీఎంపై ప్రశంసల జల్లు కురిపించారు. అంతేకాకుండా, 'అప్పలనాయుడిని చూస్తుంటే నన్ను నేను చూసుకున్నట్లే ఉంది' అని రాష్ట్రపతి అన్నారు. పార్లమెంట్‌కు సైకిల్‌పై రావడం, 100 శాతం హాజరుపై ఎంపీని ద్రౌపది ముర్ము అభినందించారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,ఆగస్ట్12 : గత రెండు రోజుల నుంచి బంగారం ధరలు పెరుగుతూ పోతున్నాయి. వరుసగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. శ్రావణమాసం కావడంతో ధరలు పెరగడంపై మహిళలు పెదవి విరుస్తున్నారు. బుధవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 1,040 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారంపై 950 రూపాయలు..18 క్యారెట్ల బంగారంపై 770 రూపాయలు పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. ఉదయం 11 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,54,860 రూపాయల వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర 1,41,950 రూపాయల వద్ద.. 18 క్యారెట్ల బంగారం ధర 1,16,140 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

# రాజ్యసభలో 'లుంగీవాలా వ్యాఖ్యలు' కలకలం

- బీజేపీ ఎంపీ సుష్మితా దేవ్ వ్యాఖ్యలపై ఎంపీ జాన్ బ్రిట్టాస్ ఆగ్రహం

న్యూఢిల్లీ,ఆగస్ట్12 : రాజ్యసభలో 'లుంగీవాలా వ్యాఖ్యలు' కలకలానికి దారి తీశాయి. బీజేపీ ఎంపీ సుష్మితా దేవ్ తనను లుంగీవాలా అంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని సీపీఐ (ఎమ్) ఎంపీ జాన్ బ్రిట్టాస్ ఆరోపించారు. ఆమె వ్యాఖ్యలను ఖండిస్తూ తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టారు. దక్షిణాది వ్యక్తిగా తన ఆహార్యం తనకు ఎంతో గర్వకారణమని ఎంపీ జాన్ బ్రిట్టాస్ తెలిపారు. పార్లమెంటు వేదికగా కించపరిచే వ్యాఖ్యలు చేయడం విచారకరమని అన్నారు. 'ఇటీవల ఓ రోజు నేను సభలో మాట్లాడుతుంటే ఆమె లుంగీవాలా అంటూ నన్ను ఉద్దేశించి అమర్యాదకర వ్యాఖ్యలు చేశారు. నేను ధోతీతో ఉన్నా. మలయాళీని,దక్షిణాదివ్యక్తిని అయినందుకు గర్వపడుతున్నా. అవమానకర వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఈ విషయంపై సభ దృష్టి సారించాలి. ఆమెకు వ్యతిరేకంగా ప్రివిలెజ్ మోషన్‌ను ప్రవేశపెట్టాను' అని తెలిపారు. తన బాధ్యతలు నిర్వర్తించనీయకుండాఎంపీ దేవ్ పదేపదే అడ్డుపడ్డారని ఎంపీ బ్రిటాస్ ఆరోపించారు.పలు మార్లు లుంగీవాలాఅని అన్నారని ఆరో పించారు. ఈ వార్తలపై రాజ్యసభలో జేపీ నడ్డా మాట్లాడుతూ లుంగీ కామెంట్స్‌ను తాము సమర్థించమని స్పష్టం చేశారు. బ్రిట్టాస్ అభ్యం తరాలు, వ్యాఖ్యలు అన్నీ రికార్డుల్లోకి చేరాయని అన్నారు. తమ దృష్టిలో అది ధోతీని కూడా చెప్పారు. సభ హుందాతనాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి కిరణ్‌రిజిజు అభిప్రాయపడ్డా రు.'సభ సభ్యులందరూ సమానమే. ఒక ఎంపీపై ఆరోపణలు వచ్చా యి. వారికి తమ వివరణ ఇచ్చేందుకూ అవకాశం ఇస్తున్నాము' అని అన్నారు.

బలగం TV BALAGAM



(మొదటిపేజీ తరువాయి)

## మహారాష్ట్ర సిఎస్‌తో సంజయ్ జాజు భేటీ



ముందుకు తీసుకెళ్లడంవంటి అంశాలపై ఇరువురు చర్చించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు, స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా సిఎండి సి.ఎస్. శెట్టిను ముంబైలో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, 'రైజింగ్ తెలంగాణ 2047' లక్ష్యాలు అంశాలనుఆయనఎస్‌బీఐ సీఎండీకి వివరించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడులఆకర్షణ,ఉపాధిఅవకాశాల కల్పనకుప్రభుత్వం చేపడుతున్న చర్యలను సంజయ్ జాజు వివరించారు.

## రాయదుర్గం భూదోపిడీని అడ్డుకుంటాం

హైదరాబాద్, ఆగస్టు 12: రాయదుర్గంలో జరు గుతున్న ఈ భూ దోపిడీని అడ్డుకుని తీరుతా మని దీనిమీద గవర్నర్, సీఐడీ, సీబీఐ దగ్గరికి పోతామని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. బుధవారం రాయదుర్గం మల్కం చెరువు ఎదురుగా నిర్మిస్తున్న పీఎం ఏక్తా యూ నిటీ మాల్ నిర్మాణ స్థలాన్ని బీఆర్ఎస్ నాయ కులతో కలిసి పరిశీలించారు. రాయదుర్గంలో రూ.1700 కోట్ల విలువైన 7 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి పీఎం ఏక్తా మాల్ నిర్మాణం పేరు తో తన బినామీ సంస్థలకు ఎలాంటి టెండర్లు లేకుండా కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఎంత పెద్ద నేరస్థుడో ఆయనకి కొమ్ము కాస్తున్న అధికారులు కూడా అంతే నేరస్థులని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు కోసం గవర్నమెంట్ రూ.200 కోట్లు లోన్ ఇచ్చింది. రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ వాళ్లకు కళ్లే కనబడటం లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బినామీ కంపెనీని నడుపుతున్నది ఐఏఎస్ జయేష్ రంజన్, ఐఎఫ్ఎస్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి అని ఆరోపించారు. ఇష్టం వచ్చినట్లు దొంగ అగ్రిమెంట్లు, టెండర్లు చేసి వేల కోట్ల రూపాయలు పందికొక్కుల లాగా దోచుకుని తింటాము అంటే కర్రు కాల్చి అధికారులకు కూడా వాతలు పెడతామన్నారు.

## డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశిరచారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## రేవంత్ సోదరుల భూ కుంభకోణం నిజం

సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఇది ఫ్యామిలీ-రన్.. ఫ్యామిలీ-డ్రైవ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంఎ÷-లాయిస్ స్కామ్ అంటూ ఆరోపించారు. అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు.. ఎటువంటి ప్రశ్నలు లేకుండా వందల కోట్లు విలువైన భూములు దక్కించుకోవచ్చంటూ సెటైర్ విసిరారు. 'సున్నా పెట్టుబడితో టెస్సరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్ అనే డిఫెన్స్ కంపెనీ పెట్టి, రాత్రికి రాత్రే కనీసం రూ.200 కోట్ల లాభం ఆర్జించినందుకు 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాల్సిందే. శ్రీధర్ బాబు, రేవంత్ రెడ్డి.. తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు కూడా ఈ అద్భుతమైన 'బిజినెస్ మోడల్' ఏంటో నేర్పించండి.



వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఇంత చౌకగా ఎలా పొందాలో శిక్షణ ఇవ్వండి. ఈ మ్యాజిక్ ట్రిక్ కేవలం అనుముల కుటుంబానికే ఎందుకు పరిమితం కావాలి? తెలంగాణ యువత మొత్తానికి ఈ 'అనుముల హబ్' అవకాశాన్ని కల్పించండి' అంటూ ఎక్స్‌లో కేటీఆర్ సెటైరికల్ కామెంట్స్ చేశారు.

## చర్చకు తానెప్పుడూ సిద్ధమే

రాయాలని సూచించారు. అలా చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు చర్చ ప్రారంభించవచ్చని.. రాత్రి వరకు చర్చ కొనసాగించేందుకు తాను సిద్ధమన్నారు. అవసరమైతే గురువారం మధ్యాహ్నం 3 గంటల వరకు కూడా చర్చను కొనసాగిద్దామని తెలిపారు. ప్రతిపక్షం అడిగే ప్రతి ప్రశ్నకూ సమాధానం ఇస్తానని షా చెప్పారు. పార్లమెంటులో 'కనిపించడం లేదు', 'పారిపోయారు' వంటి పదాలు ఉపయోగించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జి ఘటనపై చర్చకు రావాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సవాల్ చేశారు.అమిత్‌షా వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'విద్యార్థులపై లాఠీచార్జ్ ఎవరు చేశారు. కాల్పులకు ఆదేశించింది ఎవరు?. 20 రోజులుగా అమిత్‌షా ఎందుకు మాట్లాడలేదు. పార్లమెంట్ ముగిసే సమయానికి అమిత్‌షా డ్రామాలు ఆడుతున్నారు' అంటూ రాహుల్ మండిపడ్డారు.

## మాజీ జడ్జి యశ్వంత్ వర్మ దోషిగా తేల్చిన కమిటీ

రూమ్‌లో ఈ నోట్ల కట్టలు చాలా వరకు కాలిపోయాయి. కొన్ని ధ్వంసమ య్యా యి. అవన్నీ రూ.500 నోట్ల కట్టలే. ఈ అంశం వివాదాస్పదం కావడంతో పోలీసులు, ఇతర అధికారులు ఆ ఇంటికి వెళ్లి ఆ ప్రదేశాన్ని సీజ్ చేశారు. అప్పటికే ఇంట్లోని సాక్షాలు తారుమారు అయ్యాయి. ఫొటోల్లో కనిపించిన కరెన్సీ నోట్లు ఆ సమయానికి అక్కడ లేవు. మొదట ఈ నోట్ల కట్టలకు, తనకు సంబంధం లేదని యశ్వంత్ వర్మ చెప్పాడు. అసలు, ఈ నోట్లు తన ఇంటికి సంబంధం లేదని చెప్పాడు. అయితే, ఒక రిటైర్డ్ జడ్జి ఇంట్లో భారీగా నోట్ల కట్టలు కనిపించడం సంచలనంగా మారింది. జడ్జిల అవినీతి అంశం తెరమీదకు వచ్చింది. దీంతో ఈ అంశంపై పెద్ద దుమారం రేగింది. చివరకు దీనిపై పార్లమెంట్ స్పందించింది. ఈ అంశంపై విచారణ జరిపేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఒక ప్యానెల్ ఏర్పాటు చేశారు. ఈ ప్యానెల్.. ఈ అంశంపై విచారణ జరిపింది. ఈ విచారణ తర్వాత అతడిని ప్యానెల్ దోషిగా గుర్తించింది. ఇందుకు ప్రధాన కారణాలు ఇవి. ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది.. అది ఎవరిది.. ఆ డబ్బు ఎంత ఉంటుంది.. వంటి వివరాలపై యశ్వంత్ వర్మ సరైన సమాధానం చెప్పలేక పోయారు. ఆ డబ్బు ఎక్కడినుంచి వచ్చిందో తనకు తెలియదన్నాడు. ఇతరులు తన ఇంటిని అక్రమంగా వాడుకునే అవకాశం ఉందని, ఎవరో తనకు తెలియకుండా డబ్బు తన ఇంట్లో పెట్టారని వర్మ చెప్పాడు. తనపై కుట్ర చేసి ఎవరో ఆ నోట్లు తన ఇంట్లో పెట్టారని చెప్పాడు. అయితే, ఇందుకు తగ్గ సాక్షాల్ని ఆయన చూపించలేకపోయారు. ఆయన చెప్పిన సమాధానాలు నమ్మలేని విధంగా ఉన్నాయి. విచారణ ప్యానెల్ కూడా ఆ ఇంట్లోకి బయటి వ్యక్తులు వచ్చి, అంత డబ్బు ఉంచినట్లు ఆధారాలు లేవని తేల్చారు. మరోవైపు కాలిపోయిన నోట్లు తర్వాత కనిపించకపోవడంపై కూడా వర్మ సరైన సమాధానం చెప్పలేకపోయారు.ఈ అంశంలో యశ్వంత్ వర్మను లోక్‌సభ ప్యానెల్ దోషిగా తేల్చింది. వర్మ దోషిగా తేలిన నేపథ్యంలో అతడిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్నది ఆసక్తిగా మారింది.

# వైసిపి హయాంలో గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు

**దీనిపై హైకోర్టుకు సిట్ నివేదిక అందచేత**

**ఈ అక్రమాలపై వైసిపిని గట్టిగా నిలదీయాలి**

**మంత్రులతో భేటీలో సిఎం చంద్రబాబు**



అమరావతి,ఆగస్ట్12 : వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో ఘోర తప్పిదాలు జరిగాయని సీఎం చంద్రబాబు అన్నారు. ఇటీవలి కాలంలో ఇంత అన్యాయంగా జవాబపత్రాల ముల్యాంకనం ఎన్నడూ జరగలేదని.. మూడు సార్లు పేపర్లు దిద్దించడం ఏమిటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గ్రూప్-1 పరీక్ష మూల్యాంకనంలో అక్రమాలకు సంబంధించిన నివేదికను హైకోర్టుకు సిట్ సమర్పించిందని.. దీనిపై వైసీపీని నిలదీయాల్సిందే అని మంత్రులకు సూచించారు. అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం మధ్యాహ్నం లంచ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో ఘోర తప్పిదాలు జరిగాయని సీఎం అన్నారు. మంత్రులు అందరూ సిట్ రిపోర్ట్‌పై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. వైసీపీ నిర్వాకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. వాటిపై అసెంబ్లీలో కూడా చర్చిద్దామన్నారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీలో ఎటువంటి తప్పులూ చేయలేదని, అంతా పారదర్శకంగా జరిగిందని తెలిపారు. డీఎస్సీపై వైసీపీ శాసనమండలిలో లేవనెత్తితే దీటుగా సమాధానం చెబుదామన్నారు. ఈ అంశంపై చర్చించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని, ఆధారాలతో సహా నిరూపిద్దామని మంత్రులకు సూచించారు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. అగ్రెసివ్‌గా ముందుకు వెళదామని, వైసీపీ నేతలను అసెంబ్లీకి రమ్మని సవాల్ చేయాలన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట డ్రామాలాడితే ప్రజలు నమ్మరని చెప్పుకొచ్చారు. రాని, అర్హత లేని ప్రతిపక్ష హోదాను ఎవరిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గతంలో వైసీపీ అధికారంలో ఉండగా.. 23 మంది ఉంటే నలుగురిని లాగేస్తే ప్రతిపక్షహోదా టీడీపీకి పోతుందని జగన్ చెప్పారని, ఇప్పుడు ఆ మాటలను మరిచిపోయారని మంత్రులు తెలిపారు. సోషల్ మీడియాలో ఆనాటి జగన్ మాటలు నేటికీ చక్కర్లు కొడుతున్నాయని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో జరిగిన గ్రూప్-1 అక్రమాలపై శాసనమండలిలో దుమ్ముదులుపుతామని మంత్రులు అన్నారు. ఈ సందర్భంగా సిట్ నివేదికను తెలుగులోకి అనువదించి మరీ మంత్రులకు సీఎంవో అధికారులు వివరించారు.

## మైనారిటీ విద్యార్థులకు సన్మానం

- **సిఎం చేతుల మీదుగా పురస్కారాలు అందచేత: మంత్రి**



హైదరాబాద్,ఆగస్ట్12 : ప్రతిభావంతులైన మైనారిటీ విద్యార్థులను 13వ తేదీ గురువారం నాడు సన్మానిస్తామని తెలంగాణ మంత్రి అజహరుద్దీన్ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఏర్పాట్లపై మంత్రి అజహరుద్దీన్ బుధవారం సచివా లయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్-1, గ్రూప్-2లో ప్రతిభ చూపిన మైనారిటీ విద్యార్థులను సన్మానిస్తామని చెప్పు కొచ్చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మా నిస్తామని మంత్రి వెల్లడించారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. అగ్నిమాపక భద్రత, పౌర సదుపాయాలు, లాజిస్టిక్స్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించామని తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. మైనారిటీ విద్యార్థుల విద్యా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. విద్యార్థుల విజయాలు మరింత మంది యువతకు స్ఫూర్తిగా నిలవాలని మంత్రి అజహరుద్దీన్ పేర్కొన్నారు.

## ఎన్డీఎస్ఏ సూచనలు మేరకు నడుచుకోండి

- **మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల సిఎం దిశా నిర్దేశం**



హైదరాబాద్, ఆగస్టు 12: గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని దిశానిర్దేశర చేశారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశర చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలని సీఎం ఆదేశించారు. మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. దేవాదుల నుంచి 9 పంపులతో ఎత్తిపోతల చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల్లో చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టుల కింద పెండింగ్‌లో ఉన్న పరిహారం, పునరావాస చెల్లింపులు వేగవంతం చేయాలని సూచించారు. ముంపు గ్రామాలపై అధికారులు క్షేత్రస్థాయి వాస్తవ నివేదిక ఇవ్వాలని నిర్దేశిరచారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ పరిహారం పూర్తయితే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీరు నింపే అవకాశం ఉందని వివరించారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపుపై సమగ్ర అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు కన్సల్టెంట్‌ను నియమిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల హేతుబద్దీకరణకు ఇసి ఆమోదం

హైదరాబాద్,ఆగస్ట్12 : తెలంగాణలో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో పోలింగ్ స్టేషన్ల మార్పులు, పేర్ల మార్పులకు ఈసీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమో దించింది. కొన్ని పోలింగ్ స్టేషన్ల తొలగింపు, విలీనానికి కూడా అనుమతి ఇచ్చింది. ఆయా జిల్లాల వారీగా పోలింగ్ స్టేషన్ల మార్పుల జాబితాను ఈసీ విడుదల చేసింది. పోలింగ్ కేంద్రాల ప్రదేశాల మార్పునకు కూడా ఆమోదించింది. ఈ మార్పుల వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఈసీ ఆదేశించింది. ఈ మేరకు తెలంగాణ సీఈఓ కార్యాలయం బుధవారం మెమో జారీ చేసింది.




## కోల్డ్ రష్ లాజిస్టిక్స్ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం

మేడ్చల్,ఆగస్ట్12: దేవరయాంజాల్‌లో కోల్డ్ రష్ లాజిస్టిక్స్ గోదా ంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. గోదాంలో ఒక్కసా రిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసేం దుకు యత్నిస్తున్నారు. దాదాపు పదిరిరజన్లతో మంటలను అదు పులోకి తెచ్చేం దుకు ప్రయత్నిస్తున్నారు. అయితే అంతకంతకూ పెద్ద ఎత్తున్న మంటలు చెలరేగడంతో.. వాటిని ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే అగ్నిప్రమాదంతో దట్టమైన పొగలు అలుముకోవడంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే ఘటనాస్థలానికి డీఆర్ఎఫ్, ఫైర్, పోలీస్ మున్సిపల్ సిబ్బంది భారీగా మోహరించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

## అసెంబ్లీకి రాకుండా జీతమంటే ఎలా ?

**సీట్లో ఉంటే హాజరు పడేలా చర్యలు**

**స్పీకర్ అయ్యన్న పాత్రుడు స్పష్టీకరణ**

అమరావతి,ఆగస్ట్12 : అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా ఎమ్మెల్యేలు జీతాలు తీసుకోవడం సరికాదని శాసనసభాపతి చింత కాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. రానున్న అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై ఈ నెల 17న అఖిలపక్ష సమావేశం నిర్వహిం చనున్నట్లు స్పీకర్ తెలిపారు. ప్రజా సమస్యలు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై నిర్మాణాత్మక చర్చకు అవకాశం కల్పిస్తామన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు సభకు హాజరు కావడం, ప్రజల సమస్యలపై చర్చించడం మంచి పద్ధతని అన్నారు. అయితే సభకు రాకుండానే జీతాలు తీసుకోవడం మాత్రం సరికాదన్నారు. ప్రజలు తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కారం కోసం కృషిచేస్తారనే ఎమ్మెల్యేలను ఎన్నుకుంటారు. అయితే ప్రజాప్రతినిధులు తమ బాధ్యతల ను విస్మరించి సభకు హాజరు కాకుండా జీతాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ముఖ్యంగా వైసీపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరు కాకుండా బయట సంతకాలు చేసి వెళ్లిపోతున్న సందర్భాన్ని పురస్కరించుకుని స్పీకర్ వ్యాఖ్యలు చేశారు. సభ్యుల హాజరును పారదర్శకంగా పర్యవేక్షించేందుకు వారి సీట్ల వద్ద కెమెరాలను ఏర్పాటు చేశాం. ఎమ్మెల్యే తన సీటులో ఉన్నప్పుడే సభకు హాజరైనట్లు పరిగణించే విధానాన్ని అమలు చేయబోతున్నాం' అని వెల్లడించారు. డీఎస్సీ అంశాన్ని అనవసరంగా వివాదం చేయడం సరికాదన్నారు. క్రీడాకోటా నియామకాలకు సంబంధించి వాస్తవాలను రికార్డుల పరిశీలన అనంతరం వెల్లడించాల్సిన అవసరం ఉందని చెప్పారు. స్పోర్ట్స్ అంటే మాజీ మంత్రి రోజా కబడ్డీ ఆడినట్లా అని ఎద్దేవాచేశారు.

## మన వారసత్వంతో ఏనుగులు భాగస్వామ్యం

**ప్రపంచ ఏనుగుల దినోత్సవం సదర్భంగా పవన్ పోస్ట్**

అమరావతి,ఆగస్ట్12 : ఏనుగుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందిస్తూ.. ఏనుగుల ఆవాసాలు, కారిడార్ల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఏనుగు కేవలం అడవిలో జీవి మాత్రమే కాదని, పర్యావరణ సమతులత్యకు ప్రతీక అన్నారు. భారతదేశ వారసత్వం లో ఏనుగులు అంతర్భాగమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కుంకీ ఏనుగులు, హనుమాన్ చొరవతో వన్యప్రాణుల రక్షణ రక్షణను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామని పవన్ వెల్లడించారు. శిక్షణ పొందిన సిబ్బంది, రెస్క్యూ మౌలిక వసతులు, సాంకేతికతతో వేగవంతంగా స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సురక్షిత సమాజాలు, రక్షిత అడవులు, ఏనుగులకు సురక్షిత ఆవాసాలే లక్ష్యమని స్పష్టం చేశారు. ఏనుగులను కాపాడాలి.. అడవులను రక్షించాలి.. భవిష్యత్తు ను భద్రపరచాలి అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

## కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ ఆమోదం



న్యూఢిల్లీ,ఆగస్ట్12 : కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా కేరళంగా మార్చే ప్రక్రియలో మరో కీలక అడుగు పడింది. కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ బుధవారం ఆమోదం తెలిపింది. దీంతో లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ బిల్లు ఆమోదం పొం దింది. 'కేరళ బిల్లు-2026'ను లోక్‌సభ మంగళవారం ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించింది. రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ కేరళశాసనసభ 2024లో తీర్మానంచేసింది. మలయాళంలో రాష్ట్రాన్ని సాధారణంగా 'కేరళం'గా పిలుస్తుండగా, రాజ్యాంగంలోని అధికారిక పేరు మాత్రం 'కేరళ' అనే కొనసాగుతోంది. ఈ నేప థ్యంలో మలయాళ స్థానిక ఉచ్ఛా రణకు అనుగుణంగా అధికారిక పేరును మార్చాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ ప్రతి పాదనకు కేంద్ర మంత్రివర్గం 2026 ఫిబ్రవరిలో ఆమోదం తెలి పింది. అనంతరం రాజ్యాం గంలోని ఆర్టికల్-3 ప్రకారం అవసర మైన ప్రక్రియను పూర్తి చేస్తూ పేరు మార్పు బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకువ చ్చారు. రెండు సభల్లోనూ బిల్లు ఆమోదం పొం దడంతో, తదు పరి రాజ్యాంగపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత రాష్ట్రం అధికారిక పేరు 'కేరళం'గా మారనుంది. ఇందుకోసం రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో రాష్ట్రం పేరును సవరించాల్సి ఉంటుంది.

# రోడ్డున పడి విమర్శలు చేయడం కాదు దమ్ముంటే అసెంబ్లీకి రండి



- డిఎస్సీపై అనుమానాలుంటే చర్చించండి
- ఐదేళ్లలో డిఎస్సీ నిర్వహించలేని వారు విమర్శలా
- నిరాధార ఆరోపణలతో ఆందోళన చేయడం సరికాదు
- వైఎస్ జగన్‌కు హోంమంత్రి అనిత సవాల్

**అమరావతి, ఆగస్టు 12 :** మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న జగన్ ధైర్యముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ఏపీ హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. అసెంబ్లీలో అన్ని అంశాలను చర్చించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో 'అధ్యక్షా' అనే అవకాశం కూడా వైకాపా ఎమ్మెల్యేలకు జగన్ ఇవ్వట్లేదని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించని జగన్.. ఇప్పుడు నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజల్లో ఆందోళన సృష్టిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీకి రాకుండా బయట ఆరోపణలు చేయడమేంటని వైసీపీని హోంమంత్రి అనిత ప్రశ్నించారు. ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం అనంతరం వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడంపై స్పందిస్తూ.. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలకు శాసనసభలో తమ నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించే బాధ్యత ఉందన్నారు. గతంలో శాసనమండలిని రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్న జగన్‌మోహన్‌రెడ్డి.. ఇప్పుడు అదే మండలికి తమ పార్టీ ప్రతినిధులను పంపుతున్నారు. మరోవైపు ప్రజలు ఎన్నుకున్న వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరుకాకపోవడం సమంజసం కాదని అన్నారు. ఎమ్మెల్యేగా గెలవడం ఎంత గొప్ప బాధ్యతో.. నియోజకవర్గ ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. జగన్‌తో పాటు గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలకు కూడా సభలో ప్రజల తరఫున మాట్లాడే అవకాశం ఉండాలని అన్నారు.

ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని హోంమంత్రి స్పష్టం చేశారు. రోడ్లపై ఆరోపణలు చేయడం కాదు. జగన్‌మోహన్‌రెడ్డికి ధైర్యముంటే అసెంబ్లీకి రావాలి. వారి దగ్గర ఉన్న ఆధారాలను సభ ముందు ఉంచాలి. ప్రతి అంశంపై చర్చించి సమాధానం చెప్పేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. అసెంబ్లీ కంటే గొప్ప ప్రజాస్వామ్య వేదిక మరొకటి లేదని పేర్కొన్నారు. మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను హోంమంత్రి ఖండించారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో మెగా డీఎస్సీని పూర్తి చేయలేకపోయిందని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు మెగా డీఎస్సీకి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. డీఎస్సీ పక్రియను పారదర్శకంగా నిర్వహించామని, నియామకాలపై వచ్చిన ఆరోపణలకు సంబంధిత అధికారులు ఆధారాలతో వివరణ ఇచ్చారని పేర్కొన్నారు. అయినప్పటికీ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని, సీబీఐ విచారణ జరపాలని వైసీపీ పదేపదే డిమాండ్ చేయడం రాజకీయ ప్రయోజనాల కోసం యువతలో అనుమానాలు సృష్టించే ప్రయత్నమేనన్నారు. ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క డీఎస్సీని కూడా పూర్తి చేయలేని వారు ఇప్పుడు ఉద్యోగాలు పొందిన తర్వాత అక్రమాలు జరిగాయని ఆరోపించడం విడ్డూరంగా ఉంది. మీ దగ్గర ఆధారాలు ఉంటే అసెంబ్లీకి వచ్చి చూపించండి. ప్రతి అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మెగా డీఎస్సీ నియామకాలన్నీ అక్రమమంటూ ఆరోపణలు చేయడం ద్వారా ప్రభుత్వం మీదనే కాకుండా, కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల ప్రతిభపై కూడా అనుమానాలు కలిగిస్తున్నారని అనిత పేర్కొన్నారు. ఐదేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ.. కుటుంబాలకు దూరంగా ఉండి కోచింగ్ తీసుకుని, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఎంతోమంది అభ్యర్థులు కష్టపడి ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన యువత ఇప్పుడు తమ భవిష్యత్తుపై భరోసాతో ముందుకు వెళ్తున్నారు. మొత్తం డీఎస్సీ నియామకాలే అక్రమమని మాట్లాడితే వారి కష్టాన్ని, ప్రతిభను, వారి కుటుంబాల ఆనందాన్ని అవమానించినట్లే కాదా? రాజకీయాల కోసం యువత మనోభావాలతో ఆడుకోవద్దు. నిందలు వేయడం, అలజడి సృష్టించడం కాకుండా జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా చర్చించాలి. ప్రజలకు వాస్తవాలు తెలుసు. ప్రభుత్వం ప్రతి అంశంపై సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల



స్వీకరణ కార్యక్రమంలో హోంమంత్రి పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 65 వినతులను స్వీకరించారు. ఒక్కొక్కరి సమస్యను అడిగి తెలుసుకుని, పరిష్కారం సాధ్యమైన అంశాలపై సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రతిరోజూ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వినతులు స్వీకరిస్తున్నారని హోంమంత్రి తెలిపారు. వినతి తీసుకోవడంతోనే బాధ్యత పూర్తయినట్లు కాదని, సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ బాధితులకు సాధ్యమైనంత త్వరగా న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. మాషా అల్లా ఎంటర్‌ప్రైజెస్ వ్యవహారంలో డబ్బులు కోల్పోయామని పేర్కొంటూ పలువురు బాధితులు హోంమంత్రిని కలిసి తమ సమస్యను వివరించారు. ఈ వ్యవహారంలో దాదాపు 200 మంది బాధితులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని అనిత తెలిపారు. బాధితుల ఫిర్యాదులపై ప్రభుత్వం స్పందించిందని, వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపేందుకు డీసీపీ తిరుమలేశ్వరరెడ్డి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బాధితుల ఫిర్యాదులను పరిశీలించి, దర్యాప్తులో వెల్లడయ్యే అంశాల ఆధారంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

# తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి

- ఇళ్ల కేటాయింపులో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వండి
- కంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు పొంగులేటి వినతి





**న్యూఢిల్లీ,ఆగస్ట్12 :** ప్రధానమంత్రి ఆవా స్ యోజన గ్రామీణ్ కింద తెలం గాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటా యించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీ ణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి . రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు పక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్ 2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు పక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బ్జడెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి ఖఓంజ-ఉ 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేష్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్?2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు పక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ పేరుకుపోయినందున, ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. ఇకపోతే కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాల్సిందిగా పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, అది చారిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేష్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు.

# ఆర్మీరిక్రూట్‌మెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలని వినతి



- సిఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ భేటీ
- అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్12 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వ కంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# లండన్ ఎంపి ఉదయ్ నాగరాజుకు సన్మానం




**కరీంనగర్,ఆగస్ట్12:** హుస్నాబాద్ నియోజకవర్గం శని గరం గ్రామానికి చెందిన చెందిన ఉదయ్ నాగరాజు యునై టెడ్ కింగ్డమ్ హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యునిగా ఎన్నిక య్యారు. ఇటీవల సొంతూరుకు వచ్చిన ఆయనను సిద్దిపే టలో మాజీ జడ్పీటీసీ తన్నీరు శరత్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు, మాజీ ఎమ్మె ల్యే వొడితల సతీష్ కుమార్ హాజరయ్యారు. తెలంగాణ ప్రాంతం నుంచి లండన్ పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ ప్రతిష్టను ఇనుమడిం పజేసిన ఉదయ్ నాగరాజు నియోజకవర్గంతో పాటు రాష్ట్రా నికి గర్వకారణం అని బీఆర్ఎస్ నాయకులు కొనియా డారు. భారత్- యూకే సంబంధాలు మరింత బలోపేతం అవుతా యని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిగురు మామిడిమండలానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్తశ్రీనివాసరెడ్డి, సాంబారి కొమురయ్య పాల్గొన్నారు.

# ప్రతిపక్ష హోదా కోరుకుంటే రాదు

- సంఖ్యా బలం ఉంటేనే వస్తుంది
- అసెంబ్లీకి రాని ఎమ్మెల్యలే అనర్హతను పరిశీలిస్తున్నాం
- అసెంబ్లీ ఆవరణలో 14,15 తేదీల్లో స్వాతంత్ర్య ఉత్సవాలు
- ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి



**అమరావతి, ఆగస్టు 12 :** ప్రతిపక్షం అనేది ఒక హోదా..., అది సరిపడా సంఖ్యాబలం ఉంటేనే దక్కుతుందని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. అది కోరుకుంటే వచ్చేది కాదని అన్నారు. పరోక్షంగా వైసిపి డిమాండ్‌పై స్పీకర్ స్పందించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అసెంబ్లీ ప్రాంగణంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. సాయంత్రం పూట ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్ర్య ఉద్యమ ఘట్టాలను ప్రదర్శిస్తామన్నారు. పోలీసు బ్యాండ్‌తో పాటు సంస్కృతిక కార్యక్రమాలను.. ఆ రెండు రోజుల పాటు అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహిస్తామని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరు కావడం లేదని.. అలాంటి వారికి జీతాలు ఎందుకు ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ఎమ్మెల్యేలు శాసనసభకు హాజరుకాకపోవడమేంటన్నారు. సభకు రాని వారికి వేతనాలు ఇవ్వకూడదని.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరిగి చట్టం తీసుకురా వాలని అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు. సభకు రానివాళ్లు ఎమ్మెల్యేలుగా ఎందుకున్నా రు?కొందరు సభ్యుల దొంగ సంతకాలను అరికట్టేందుకే ఫేస్ రికగ్నిషన్ పెట్టాం. 6 నెలల పాటు సభకు రాకుంటే అనర్హత వేటు వేసే అంశం చర్చల స్థాయిలో ఉంది. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో చూస్తున్నాం. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపుపై సాధా రణ పరిపాలన శాఖతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని అయ్యన్న తెలిపారు. ఆరు నెలలుగా అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అంశం వివిధ స్థాయిలో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. కేందప్రభుత్వం దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకెళ్లామని.. తమకు ఎలాంటి మార్గనిర్దేశం చేస్తుందో వేచి చూస్తున్నామని వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి రాని సభ్యులకు కొత్త ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ప్లాట్స్ కేటాయించాలా. అని ప్రశ్నించారు. ఈ విషయంపైనా ప్రభుత్వ పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుంటా మని తెలిపారు. ఎమ్మెల్యేలకు క్వార్టర్స్ కేటాయింపు జీఏడీపై తాము చర్చించి నిర్ణయం తీసుకుంటామని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అసెంబ్లీకి రాని వారు ఎమ్మెల్యేగా ఎందుకని ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఒకే లిఫ్ట్ ఉన్నందున పెద్ద వయస్సు ఉన్న వారు కింది అంతస్తులు కోరుకునేవారని ప్రస్తావించారు. అమరావతిలో మాత్రం ఎక్కువ లిఫ్ట్‌లు అందుబాటులో ఉండటం, వెంటిలేషన్, కాలుష్యం తక్కువ తదితర కారణాలతో పెద్ద వయస్సు ఎమ్మెల్యేలు పై అంతస్తులను కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

# శృంగేరి పీఠాధిపతుల సూచనల మేరకే
## రాజన్న ఆలయాభివృద్ధి..

**-గర్భాలయం, మహామండపాన్ని ముట్టేది లేదు..**
**-దుష్ప్రచారాన్ని నమ్మవద్దు**
**-శిఖరాన్ని 4 అడుగులు పెంచి పూర్తి**
**-శిలామయంగా నిర్మాణం..**
**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

'దక్షిణ కాశీ'గా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను పూర్తిగా ఆగమ శాస్త్ర నియమాలకు, భక్తుల మనోభావాలకు అనుగుణంగానే చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు . బుధవారం శృంగేరి దక్షిణామ్నాయ శ్రీ శారదా పీఠాన్ని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, సీఎంఓ ప్రతినిధులు, ఆలయ అర్చకులు, అధికారుల బృందంతో కలిసి సందర్శించిన అది శ్రీనివాస్ జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామివారిని కలిశారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు జరిగిన పనులు, చేపట్టబోయే అభివృద్ధి నమూనాలు, ఫోటోలను పీఠాధిపతికి వివరించి దాదాపు గంటన్నర పాటు సుదీర్ఘంగా చర్చించారు.

అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆలయ గర్భాలయం, మహామండపాన్ని తొలగిస్తున్నారంటూ గత రెండు రోజులుగా సోషల్ మీడియా, కొన్ని పత్రికల్లో వస్తున్న వార్తల్లో నిజం లేదని తేల్చిచెప్పారు. మూలమూర్తులు ఉన్న గర్భాలయాన్ని గానీ, మహామండపాన్ని గానీ ఎట్టి పరిస్థితుల్లోనూ తాకేది లేదని, భక్తులు ఎలాంటి అపోహలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. 1973లో ఇటుకలు, సిమెంట్‌తో నిర్మించిన ప్రస్తుత గోపుర శిఖరం స్థానంలో, భవిష్యత్తులో బంగారు తాపడం చేసుకునేందుకు అనువుగా పూర్తి శిలామయ (రాతి) శిఖరాన్ని నిర్మించాలని శృంగేరి పీఠాధిపతి సూచించారని తెలిపారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు శిఖర దర్శనం స్పష్టంగా లభించేలా, ప్రస్తుత శిఖరం ఎత్తును మరో 4 నుండి 4.5 అడుగుల మేర పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు .



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి కోసం ఇప్పటికే రూ.250 కోట్ల నిధులు కేటాయించగా 55 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు . ఆలయ నిర్మాణానికి దాదాపు 4.80 లక్షల క్యూబిక్ ఫీట్ల శిలలను ఉపయోగిస్తున్నామని, భక్తుల సౌకర్యార్థం పాత రేకుల షెడ్డు స్థానంలో ఆధునిక అనివెట్టి మండపాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. శృంగేరి పీఠాధిపతుల సూచనలు, ఆగమ శాస్త్ర నిబంధనలను పాటిస్తూ ఆలయ పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేస్తామని దేవాదాయ కమిషనర్ హనుమంతరావు తెలిపారు.

రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా శృంగేరి పీఠాధిపతుల సూచనలు, ఆశీస్సులు తీసుకున్నట్లు ఆలయ ఉప ప్రధాన అర్చకులు శరత్ శర్మ, ఇన్‌చార్జి స్థానాచార్యులు ఉమేష్ శర్మ తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలు, సాంకేతిక విషయాలపై పీఠాధిపతులతో కూలంకషంగా చర్చించినట్లు పేర్కొన్నారు.

ప్రస్తుతం ఇటుకలతో నిర్మించిన గోపుర శిఖరాన్ని శిలామయంగా నిర్మించడం శ్రేయస్కరమని పీఠాధిపతులు సూచించినట్లు ప్రస్తుత గర్భాలయ ప్రాకారం పైన ఉన్న శిఖర స్థాయి నుంచి సుమారు నాలుగు నుంచి 4.5 అడుగుల మేర ఎత్తు పెంచి శిలామయ శిఖరం, కలశం నిర్మించే దిశగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

# వెంకటేశం మృతి వెనుక కుట్రదారులను తేల్చాలి..

**-నేరం వెనుక ఎంత పెద్దవాళ్లున్నా.. బయటకు తీయాలి..**
**-రాజకీయాలకు సామాన్యుల ప్రాణాలు బలి కావొద్దు**
**-వెంకటేశం కుటుంబానికి అండగా ఉంటా..**
**- కుమార్తె చదువు బాధ్యత నాదే..**
**-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్**



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

నేత కార్మికుడు వెంగళ వెంకటేశం మృతి ఘటన వెనుక అసలు కుట్రదారులు, సూత్రధారులు ఎవరున్నారో, ఎంత పెద్ద వ్యక్తులు ఉన్న సమగ్ర దర్యాప్తు ద్వారా తేల్చాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ డిమాండ్ చేశారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్‌కు చెందిన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పరామర్శించారు. వెంకటేశం భార్య, తల్లి, కుమార్తెను ఓదార్చి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ హత్యా రాజకీయాలకు పాల్పడుతోందని,

వెంకటేశం మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపి, అసలు కారణాలు, బాధ్యులు, సూత్రధారులను వెలుగులోకి తీసుకురావాలని పోలీసులను డిమాండ్ చేశారు. . రాజకీయంగా ఎదుర్కోవాలంటే ఎన్నికల్లో తలపడాలని, సామాన్య ప్రజలను రాజకీయాలకు బలిపశువులుగా మార్చడం సమర్థనీయం కాదన్నారు.

వెంకటేశం మృతి ఘటనలో కొంతమంది కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసినప్పటికీ, వారు కేవలం పాత్రధారులేనని, అసలు సూత్రధారులు ఎవరో దర్యాప్తులో తేల్చాల్సి ఉందని అన్నారు. ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెబుతున్నప్పటికీ ఇద్దరినే రిమాండ్‌కు పంపి, ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పారదర్శకంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు .వెంకటేశం కుటుంబం నివసిస్తున్న ఇల్లు ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని, ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినామని, ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయలేని పరిస్థితిలో ఉంటే బీఆర్ఎస్ తరపున తామే ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు.

### కుమార్తె భవిష్యత్ బాధ్యత నాదే

వెంకటేశం 11 ఏళ్ల కుమార్తె ఐదో తరగతి చదువుతున్నదని,బాలిక పేరుపై రూ.3 లక్షలు డిపాజిట్ చేసినట్లు తెలిపారు . పదో తరగతి వరకు ఆమె చదువు ఖర్చులను వ్యక్తిగతంగా భరిస్తానని, ఆ తర్వాత కూడా ఆమెకు నచ్చిన చదువు కొనసాగించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని కూడా బీఆర్ఎస్ తరపున అందించినట్లు తెలిపారు.కుమార్తె మూడు రోజులుగా తినకుండా తండ్రి కోసం ఎదురుచూస్తోందని కుటుంబ సభ్యులు చెప్పడంతో తాను తీవ్రంగా కలత చెందానని అన్నారు.

ఈ ఘటనను రాజకీయ కోణంలో కాకుండా ఒక కుటుంబానికి జరిగిన అన్యాయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని కోరారు. వెంకటేశం మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

"ఈ నేరం వెనుక ఎవరు ఉన్నారు, కుట్ర చేసింది ఎవరు,నేరానికి పాల్పడింది ఎవరు, అనే విషయాలను పూర్తిగా బయటకు తీసుకురావాలని,వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు మేము కుటుంబం వెంటే ఉంటామని,ఆ కుటుంబాన్ని ఒంటరిగా వదిలిపెట్టమని అన్నారు.పోలీసు దర్యాప్తు నిష్పక్షపాతంగా సాగాలని,అసలు బాధ్యులు, సూత్రధారులు ఎవరైనా వారిని చట్టం ముందు నిలబెట్టాలని స్పష్టం చేశారు.

# తిప్పాపూర్ సబ్ సెంటర్‌లో టీకాల కార్యక్రమం పరిశీలన..

బలగం టీవీ, వేములవాడ :

రాజన్న సిరిసిల్ల జిల్లా తిప్పాపూర్ సబ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ పరిశీలించారు. చిన్నారులు, గర్భిణులకు అందిస్తున్న టీకాల ప్రక్రియను పరిశీలించడంతో పాటు టీకాల నిల్వ, కోల్డ్‌చైన్ నిర్వహణ, రికార్డుల నమోదు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ టీకాలతో నివారించగల వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు అర్హులైన ప్రతి చిన్నారి, గర్భిణికి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు టీకాల ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.సబ్ సెంటర్ పరిధిలో టీకాలకు అర్హులైన పిల్లలు, గర్భిణులను గుర్తించి, ఎవరూ టీకాలకు దూరం కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంపత్‌కుమార్, ఆర్బీ ఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ నయీమా, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ ఐశ్వర్య,ఏ ఎన్ ఎం లు, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



# గీతన్నలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి




**-.కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి. రమణ**

బలగం టీవీ,తంగళ్లపల్లి:

కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి. రమణ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలులో జాప్యాన్ని నిరసిస్తూ ఆగస్టు 2 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా 'అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర' నిర్వహిస్తుండగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ.. గీత కార్మికుల పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచుతామని, ప్రమాదాల్లో మృతిచెందిన వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా నెల రోజుల్లో అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు దాటినా హామీలు అమలు కాలేదని అన్నారు .ప్రమాదాలకు గురైన గీత కార్మికులకు చెల్లించాల్సిన సుమారు రూ.20 కోట్ల ఎక్స్‌గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలనే జీవో ఉన్నప్పటికీ కొత్త దరఖాస్తులు స్వీకరించడం లేదన్నారు. కొత్త డిమాండ్లు ఏమీ లేవని, ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరారు.

సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సభ్యత్వం కలిగిన 2.30 లక్షల మంది గీత కార్మికుల్లో కేవలం 30 వేల మందికే 'కాటమయ్య రక్షణ కవచం' అందిందన్నారు. అర్హులందరికీ రక్షణ కవచాలు అందించాలని కోరారు. ప్రతి గౌడ సొసైటీకి తాటి, ఈత చెట్ల పెంపకానికి ఐదెకరాల భూమి కేటాయించాలని, నీరా, తాటి ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు.నందనంలోని నీరా ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని, బడ్జెట్‌లో నీరాకు కేటాయించిన రూ.25 కోట్లు, సంక్షేమానికి కేటాయించిన రూ.67 కోట్లను విడుదల చేయాలని కోరారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకే బస్సు యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఆగస్టు 18లోగా ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, యాత్ర బృంద సభ్యులు, గౌడ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పులి లక్ష్మీపతి, ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, జిల్లా కన్వీనర్ కందుకూరి రామగౌడ్, మండల అధ్యక్షుడు బత్తిని మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ యాత్రకు మద్దతు ప్రకటించారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు..

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తెలిపారు.

ఈ నెల 15వ తేదీన జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న భారత స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లను అదనపు కలెక్టర్, అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయిస్తున్నామని తెలిపారు. డయాస్, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, సౌండ్ సిస్టం, అవసరమైన మేర కుర్చీలు, త్రాగునీటి సరఫరా వంటి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సిరిసిల్ల శ్రీధర్ బాబు, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణలో అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్పీ మహేష్ బి. గితే**

బలగం టీవీ, వేములవాడ :

నేరాల నియంత్రణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలు అందించాలని ఎస్పీ మహేష్ బి. గితే పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం రుద్రంగి పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ మహేష్ బి. గితే తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ.. సిబ్బంది నిర్వహించిన ఫుట్‌డ్రిల్, లాఠీడ్రిల్‌ను పరిశీలించి అభినందించారు. అనంతరం స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను సమీక్షించారు. కేసుల దర్యాప్తులో వేగం, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సైబర్ మోసాలు, గల్ఫ్ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. నకిలీ ఉద్యోగ ప్రకటనలు, వీసా మోసాలు, నకిలీ ఏజెంట్లు, సోషల్ మీడియా మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను భాగస్వాములను చేయాలని, ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించాలన్నారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠినంగా వ్యవహరించాలని, యువత డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది గ్రామాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసి రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అనుమానితులపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. సిసిటి ఎన్ ఎస్ లో అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతికతను సిబ్బంది సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరును ఆయన అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ రవీందర్, ఎస్ఐ మోతీలాల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## రోడ్డు భద్రత అందరి బాధ్యత..

**-డిటివో డి. శ్రీనివాస్**

బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట:

రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని జిల్లా రవాణా శాఖ అధికారి డి. శ్రీనివాస్ సూచించారు. జిల్లా కలెక్టర్, రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆటో, పాఠశాల బస్సు డ్రైవర్లు, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని గొల్లపల్లి నుంచి సుమారు 50 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిటివో డి. శ్రీనివాస్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులు, విద్యార్థులను ఎక్కించుకోరాదని సూచించారు.

విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను వినియోగించాలని అధికారులు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, పరిసరాల్లోని వాహనదారులకు సైతం రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పృధ్వీరాజ్ వర్మ, సీఐ ఓ. వెంకటేష్, జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు మనోరచారి, సర్పంచ్ ఎనగందుల నర్సింలు, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, మోటార్ డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు, ఆటో, బస్సు డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకుల మెమోరాండం

బలగం, టీవీ ఇల్లంతకుంట



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ USPC పిలుపుమేరకు దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం లో తహసీల్దార్ రాచకట్ల సురేష్ కు మెమోరాండం అందజేశారు ఈ సందర్భంగా పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కు సమర్పించారు. అనంతరం వార మాట్లాడుతూ ఉపాధ్యాయ,విద్యారం సమస్యలు సత్వర పరిష్కారం కోసమే మెమోరాండం సమర్పించడం జరిగిందన్నారు. పి అర్ సి నివేదిక తెప్పించి వెంటనే అమలు చేయాలని అలాగే ఆరు విడుతల డి ఎ లు వెంటనే మంజూరు చేయాలన్నారు.2003 DSC ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని,G. O 25 ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక్క ఉపాధ్యాయుడు ఉండేలా సవరించాలని కోరారు.ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు చేపట్టడంతో పాటు కేజీబీవి ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలన్నారు. BEd అర్హతలు ఉన్న ఉపాధ్యాయులందరికీ సీనియార్టీ ప్రకారం పిఎస్ హెచ్ఎం ప్రమోషన్లు కల్పించాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 జీరో కింద జీతాలు చెల్లించాలని ప్రతి విద్యార్థిని విద్యార్థులకు సరిపడా పుస్తకాలు యూనిఫార్మ్స్ వెంటనే అందించాలని,మధ్యాహ్న భోజనంలో మెను సవరించి,మధ్యాహ్న భోజన వర్కర్లకు నెలనెలా జీతాలు అందించాలన్నారు.ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ EHS లో ఉపాధ్యాయుల జీతంలో కోత విధిస్తున్నప్పటికీ ఏ ఒక్క ఉపాధ్యాయునికి సరైన ట్రీట్మెంట్ అందడం లేదని అన్ని ఆసుపత్రిలో వైద్యం అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రమేష్ BTF రాష్ట్ర అధ్యక్షులు, తూముకుంట నరేందర్ రెడ్డి DTF మండల అధ్యక్షులు, రామేశ్వర్ రెడ్డి DTF రాష్ట్ర కౌన్సిలర్, సుద్దాల రమేష్ ప్రధాన కార్యదర్శి ,ఆడెపు సంపత్ కుమార్ BTF మండల అధ్యక్షులు, లావుడియా శ్రీనివాస్ TPTF మండల అధ్యక్షుడు, కాసారపు కృష్ణారెడ్డి, వేముల అశోక్ రెడ్డి, పత్తి వంశీధర్ రెడ్డి, సుద్దాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గతేడాది అమెరికా దాడిలో 153 మంది యెమెన్ పౌరులు బలి

**పెంటగాన్ నివేదిక**

- **హూతీ తిరుగుబాటుదారులను లక్ష్యంగా చేసుకుని జరిపిన దాడిలో ప్రమాదం**
- **243 మందికి తీవ్ర గాయాలు.. నివేదిక విడుదల చేసిన పెంటగాన్**

బలగం టీవీ,వాషింగ్టన్:

గతేడాది యెమెన్ లోని ఇరాన్ మద్దతుగల 'హూతీ' తిరుగుబాటుదారుల స్థావరాలపై అమెరికా జరిపిన వైమానిక దాడుల్లో 150 మందికి పైగా సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయారని పెంటగాన్ (అమెరికా రక్షణ శాఖ) నివేదిక వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత సైనిక చర్యల్లో పౌర నష్టం పెరగడంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో ఈ నివేదిక వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది.

దాడుల వివరాలు & జరిగిన నష్టం:

ప్రధాన లక్ష్యం: ఎర్రసముద్రంలో అంతర్జాతీయ వాణిజ్య నౌకలు మరియు ఇజ్రాయెల్‌పై హూతీ తిరుగుబాటుదారులు జరుపుతున్న దాడులను తిప్పికొట్టేందుకు 2025 ఏప్రిల్‌లో అమెరికా ఈ దాడులు చేపట్టింది.

పౌర నష్టం: రాజధాని సనా తో పాటు రస్ ఈసా పోర్ట్‌పై జరిపిన మూడు ప్రధాన వైమానిక దాడుల్లో మొత్తం 153 మంది పౌరులు మరణించగా, మరో 243 మంది గాయపడ్డారని పెంటగాన్ సమీక్ష పేర్కొంది.

రస్ ఈసా పోర్ట్‌పై ఘోర దాడి: పోర్ట్‌ను లక్ష్యంగా చేసుకుని జరిపిన దాడిలోనే అత్యధికంగా 80 మంది ప్రాణాలు కోల్పోగా, 171 మంది గాయపడ్డారు. హూతీలకు లభించే అక్రమ చమురు ఆదాయాన్ని అడ్డుకోవడమే తమ ఉద్దేశమని, పౌరులను బలితీసుకోవడం కాదని అమెరికా సెంట్రల్ కమాండ్ అప్పట్లో సమర్థించుకుంది.

పెరుగుతున్న వివాదం:

యుఎస్ మిలటరీ నిఘా సమాచారం, చిత్రాల ఆధారంగా ఈ దాడుల్లో పౌరులు మరణించారనేది వాస్తవమని పెంటగాన్ నిర్ధారించింది. ఇటీవల ఇరాన్‌లోని ఓ ప్రాథమిక పాఠశాలపై జరిగిన అమెరికా క్షిపణి దాడిలో 168 మంది వరకు మరణించడంతో పాటు రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ 'పౌర నష్ట నివారణ' విభాగాన్ని కుదించడంపై అమెరికా కాంగ్రెస్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం హూతీలు తమ దాడులను మళ్లీ తీవ్రతరం చేయడంతో యెమెన్‌లో అంతర్యుద్ధం తిరిగి మొదలవుతుందనే భయాలు వ్యక్తమవుతున్నాయి.

# నేపాల్ యువ ప్రభుత్వ విజయం అత్యవసరం

**ఆర్ఎస్‌పీ అధ్యక్షుడు రబీ లామిఛానే**

- **'జెన్ జీ' విప్లవంతో బాధ్యతలు చేపట్టిన బాలేంద్ర షా ప్రభుత్వంపై రబీ వ్యాఖ్యలు**
- **ప్రజల ఆకాంక్షలు నెరవేర్చకపోతే దేశం మళ్లీ సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరిక**

బలగం టీవీ,వాషింగ్టన్:



నేపాల్‌లో 'జెన్ జీ' (Gen Z) యువజన ఉద్యమ పునాదులపై ఏర్పడిన ప్రస్తుత యువ ప్రభుత్వం కచ్చితంగా విజయం సాధించాల్సిందేనని, లేదంటే దేశం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయే ప్రమాదముందని అధికార రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (RSP) అధ్యక్షుడు రబీ లామిఛానే స్పష్టం చేశారు. అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కాఠ్మాండులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

యువ నేతృత్వానికే ప్రాధాన్యం: మార్చి 2026లో ప్రధానమంత్రి బాలేంద్ర షా నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం యువత ఆకాంక్షలను నెరవేరుస్తుందని హామీ ఇచ్చిందని, దీనిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

గత విప్లవం గురించి ప్రస్తావన: 2025 సెప్టెంబర్‌లో కేవలం రెండు రోజుల పాటు సాగిన 'జెన్ జీ' ఉద్యమం రెండుమూడొంతుల మెజారిటీ ఉన్న కేపీ ఓలీ ప్రభుత్వాన్ని కూల్చివేసిందని గుర్తుచేశారు.

ఫలితాలు చూపించాల్సిందే: పొందిన అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రజలు కోరుకున్న మార్పును తీసుకురావడంలో యువ నాయకత్వం విఫలమైతే, ప్రజాభిప్రాయం త్వరగా మారిపోయి కొత్త సంక్షోభానికి దారితీస్తుందని లామిఛానే స్పష్టం చేశారు.

ప్రజా సంక్షేమం, సమర్థవంతమైన పాలన దిశగా ఈ ప్రభుత్వం త్వరితగతిన ఫలితాలను సాధించాల్సిన అవసరం ఉందో అని రబీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



## కొలంబియాలో భూకంపం.. 250 దాటిన మృతుల సంఖ్య

బలగం టీవీ,వాషింగ్టన్:

దక్షిణామెరికా దేశమైన కొలంబియాలో సంభవించిన భారీ భూకంపం తీవ్ర తీవ్రతతో విరుచుకుపడింది. సోమవారం పశ్చిమ కొలంబియా పరిధిలో 7.4 తీవ్రతతో వచ్చిన భూకంపం కారణంగా ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 254కు చేరింది. శిథిలాల కింద వందలాది మంది చిక్కుకుని ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

నేలమట్టమైన భవనాలు: భూకంప ధాటికి పెరిరా, కాలి నగరాల్లో బహుళ అంతస్తుల భవనాలు, ఇళ్లు, పాఠశాలలు, హెల్త్ సెంటర్లు తీవ్రంగా పగుళ్లు బారినపడి కుప్పకూలాయి.

నగరాల వారీగా మరణాలు: పెరిరా నగరంలో అత్యధికంగా 101 మంది, కాలి నగరంలో 95 మంది ప్రాణాలు కోల్పోయారు.

స్తంభించిన విద్యుత్ వ్యవస్థ: పసిఫిక్ తీర ప్రాంతమైన చాకోలోని గిరిజన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది.

దెబ్బతిన్న కాఫీ తోటలు: గ్రామీణ ప్రాంతాల్లోని కాఫీ తోటలకు విస్తృత నష్టం వాటిల్లింది. నేషనల్ కాఫీ ఫెడరేషన్ ప్రతినిధులు స్థానిక రైతులతో సంప్రదింపులు జరుపుతూ నష్టాన్ని అంచనా వేస్తున్నారు.

ప్రస్తుతం బాధితులను కాపాడేందుకు ఆర్మీ, విపత్తు సహాయక బృందాలు శిథిలాలను తొలగిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేశాయి.

## ఆగస్టు 15న 'ఇండియా ఇండిపెండెన్స్ డే'గా ప్రకటించిన 2 అమెరికా రాష్ట్రాలు!

- **న్యూయార్క్, న్యూజెర్సీ గవర్నర్ల కీలక ప్రకటనలు**
- **భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం వేళ భారతీయ అమెరికన్లకు గౌరవం**

బలగం టీవీ, న్యూయార్క్

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికాలోని ప్రముఖ రాష్ట్రాలైన న్యూయార్క్, న్యూజెర్సీలు ఆగస్టు 15ను "ఇండియా ఇండిపెండెన్స్ డే"గా అధికారికంగా ప్రకటిస్తూ (Proclamation) నిర్ణయం తీసుకున్నాయి. స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య దేశంగా భారత్ సాధించిన పురోగతితో పాటు అమెరికా అభివృద్ధిలో 'భారతీయ అమెరికన్ల' (Indian-Americans) పాత్రను గుర్తిస్తూ ఈ ప్రకటనలు విడుదల చేశారు.

గవర్నర్ల ప్రశంసలు:

న్యూయార్క్: న్యూయార్క్ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 15ను భారత స్వాతంత్ర్య దినోత్సవంగా పాటిస్తున్నట్లు గవర్నర్ కాథీ హోచుల్ వెల్లడించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారత్ చేసిన పోరాటం, ప్రజాస్వామ్య విలువల పట్ల భారత్‌కు ఉన్న నిబద్ధతను ఆమె కొనియాడారు.

న్యూజెర్సీ: న్యూజెర్సీలో అత్యధిక సంఖ్యలో భారతీయులు నివసిస్తున్నారని, ఐటీ, హెల్త్‌కేర్, బిజినెస్, విద్య రంగాల్లో విదేశీ భారతీయులు అందిస్తున్న సేవలు అపారమైనవని గవర్నర్ మైకీ షెరిల్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

అమెరికా వ్యాప్తంగా ఘన గుర్తింపు:

అమెరికాలో సుమారు 54 లక్షల (5.4 మిలియన్లు) మంది భారత సంతతి ప్రజలు నివసిస్తున్నారు. ఇప్పటికే మసాచుసెట్స్ గవర్నర్ మౌరా హీలీ, బోస్టన్ మేయర్ మిచెల్ వు కూడా ఆగస్టు 15ను 'ఇండియా డే'గా ప్రకటించారు. ఈ గౌరవ ప్రకటనలపై న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ హర్షం వ్యక్తం చేస్తూ ఇరు దేశాల మధ్య మైత్రికి ఇది నిదర్శనమని తెలిపింది.

## రష్యా చమురు సుంకాల వివాదం

# మోడీ, ట్రంప్ పరిష్కరించుకుంటారు

**100% టారిఫ్ హెచ్చరికల వేళ అమెరికా అధ్యక్ష సలహాదారు పీటర్ నవారో వ్యాఖ్యలు**

**రష్యా చమురు కొనుగోళ్లపై భారతీయుల నెటిజన్ల నుంచి నిరసన ఎదురైందని వెల్లడి**

బలగం టీవీ,వాషింగ్టన్:





రష్యా నుంచి ముడి చమురు దిగుమతులు చేసుకుంటున్న దేశాలపై 100 శాతం వరకు భారీ టారిఫ్‌లు విధించేందుకు అమెరికా ప్రతిపాదిస్తున్న సంచలన చట్టంపై వైట్‌హౌస్ సీనియర్ సలహాదారు పీటర్ నవారో స్పందించారు. భారత్‌పై టారిఫ్‌లు విధించే అంశాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీలు చర్చించుకుని స్నేహపూర్వకంగా పరిష్కరించుకుంటారని ఆయన స్పష్టం చేశారు. ఇరు దేశాల నేతల మధ్య అద్భుతమైన పని సంబంధాలు (Working Relationship) ఉన్నాయని తెలిపారు.

సోషల్ మీడియా దాడిపై అసంతృప్తి:

ఉక్రెయిన్‌పై రష్యా దాడికి ముందు భారత్‌తో రష్యాకు పెద్దగా చమురు వాణిజ్యం లేదని, యుద్ధం తర్వాతే భారత్ రష్యా నుంచి తక్కువ ధరకు ముడిచమురు కొనుగోలు చేసి శుద్ధి చేసిన ఉత్పత్తులను ఎగుమతి చేసిందని నవారో విమర్శించారు. కొన్ని నెలల క్రితం 'ఫైనాన్షియల్ టైమ్స్'లో దీనిపై తాను రాసిన వ్యాసం వల్ల సామాజిక మాధ్యమాల్లో భారతీయ నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత ('ఫైర్‌బాంబ్') ఎదుర్కొన్నానని ఆయన గుర్తుచేసుకున్నారు. అమెరికాలో సమస్యలను ఇలాంటి పద్ధతుల్లో కాకుండా చర్చల ద్వారానే పరిష్కరించుకుంటామని పేర్కొన్నారు.

సెనేట్ ఆమోదించిన 'లిండ్సే ఓ. గ్రాహం' బిల్లు:

రష్యా, ఇరాన్‌లపై ఆర్థిక ఒత్తిడి పెంచేందుకు 'లిండ్సే ఓ. గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ 2026' బిల్లును ఆగస్టు 7న అమెరికా సెనేట్ 86-11 భారీ మెజారిటీతో ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం రష్యా నుంచి చమురు, సహజవాయువును అత్యధికంగా కొనుగోలు చేసే తొలి ఐదు దేశాల నుంచి దిగుమతయ్యే వస్తువులపై 100% వరకు సుంకాలు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి లభిస్తుంది. రష్యా చమురు కొనుగోలులో ప్రధానంగా ఉన్న భారత్, చైనాల ఎగుమతులపై ఈ బిల్లు ప్రభావం చూపే అవకాశముంది.

# జపాన్‌పైకి ఉత్తర కొరియా బాలిస్టిక్ మిస్సైల్ ప్రయోగం!

- **వోన్సమ్ తీరం నుంచి అర్ధరాత్రి ప్రయోగించిన పియోంగ్‌యాంగ్**
- **ఆగస్టు 17 నుంచి ప్రారంభం కానున్న అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలు**

బలగం టీవీ, టోక్యో



ఉత్తర కొరియా మరోసారి తన సైనిక సత్తా చాటుతూ జపాన్ దిశగా బాలిస్టిక్ మిస్సైల్‌ను ప్రయోగించింది. భారత కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి 2:30 గంటల సమయంలో ఉత్తర కొరియాలోని వోన్సమ్ ప్రాంతం ఉత్తర తీరం నుంచి ఈ క్షిపణిని ప్రయోగించినట్లు జపాన్ ప్రభుత్వం వెల్లడించింది. ఈ మిస్సైల్ జపాన్ ప్రత్యేక ఆర్థిక మండలి (SEZ) సమీపంలో పడిందని తెలిపారు.

సైనిక విన్యాసాలకు నిరసనగానే..:

ఆగస్టు 17 నుంచి అమెరికా, దక్షిణ కొరియా సంయుక్తంగా నిర్వహించనున్న వార్షిక వేసవి సైనిక విన్యాసాలను తమ దేశ భద్రతకు ముప్పుగా ఉత్తర కొరియా భావిస్తోంది. ఇవి తమపై దాడికి ముందస్తు సన్నాహాలేనని ఆరోపిస్తున్న పియోంగ్‌యాంగ్, దానికి సమాధానంగానే ఈ మిస్సైల్ ప్రయోగానికి దిగింది. వారంలో ఉత్తర కొరియా జపాన్ దిశగా క్షిపణిని ప్రయోగించడం ఇది రెండోసారి కావడం గమనార్హం.

తీవ్రంగా స్పందించిన జపాన్:

ఈ ఘటనపై జపాన్ రక్షణ శాఖ మంత్రి షింజిరో కొయిజుమి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రయోగం ప్రాంతీయ శాంతి, భద్రతలకు ముప్పు కలిగిస్తుందని, తమ నిరసనను చైనా దౌత్య మార్గాల ద్వారా ఉత్తర కొరియాకు తెలియజేశామని చెప్పారు. ప్రస్తుతం జపాన్, దక్షిణ కొరియా, అమెరికా దేశాలు సంయుక్తంగా ఈ మిస్సైల్ దాడిపై విచారణ జరుపుతున్నాయి. కాగా, సముద్రంలో పడిన ఈ క్షిపణి వల్ల జరిగిన నష్టంపై ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు.

# బలూచిస్తాన్‌లో పాక్ ఆర్మీ వైమానిక దాడి



**28 మంది పౌరులు బలి!**

- **నిద్రిస్తున్న పౌరులపై మిస్సైళ్లు, డ్రోన్లతో విరుచుకుపడ్డ పాకిస్తాన్ సేనలు**
- **సూరబ్ జిల్లా గోంధం గ్రామంలో ఘోరం.. మృతుల్లో తొమ్మిది మంది పిల్లలు, ఏడుగురు మహిళలు**

బలగం టీవీ, బలూచిస్తాన్

పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్ ప్రాంత్‌లో పాక్ ఆర్మీ తీవ్ర అణచివేత చర్యలకు పాల్పడుతోంది. ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాన్ని అణచివేసే నెపంతో సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకుని అర్ధరాత్రి వేళ వైమానిక దాడులకు తెగబడింది. మంగళవారం అర్ధరాత్రి సూరబ్ జిల్లాలోని గోంధం గ్రామంపై జరిపిన ఈ దాడిలో 28 మంది పౌరులు ప్రాణాలు కోల్పోగా, మరో 17 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని అంతర్జాతీయ మీడియా వెల్లడించింది.

నిద్రలోనే అనంత లోకాలకు..

గత రెండు నెలలుగా పాక్ ప్రభుత్వ వివక్ష, అణచివేత ధోరణికి నిరసనగా బలూచిస్తాన్‌లో ప్రజలు, ఉద్యమకారులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ పోరాటాన్ని తొక్కిపెట్టేందుకు పాక్ ప్రభుత్వం పోలీసులతో పాటు సైన్యాన్ని ప్రయోగించింది. అర్ధరాత్రి దాటిన తర్వాత 2.00 గంటల సమయంలో ఇళ్లల్లో ప్రశాంతంగా నిద్రిస్తున్న సమయాన్నే ఆసరాగా చేసుకుని పాక్ ఆర్మీ మిస్సైళ్లు, డ్రోన్లతో దాడులు చేసింది.

ఈ ఘోరకలిలో 9 మంది చిన్నారులు, 7 గురు మహిళలు సహా 12 మంది పురుషులు నిద్రలోనే ప్రాణాలు కోల్పోయారు. ఇళ్లు కూలిపోవడంతో శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోగా, పసిపిల్లల మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోవడం అక్కడి హృదయవిదారక పరిస్థితులకు అద్దం పడుతోంది.

మిలటరీ మౌనం:

ఈ దారుణ మారణకాండపై పాకిస్తాన్ మిలిటరీ మీడియా విభాగం (ISPR) ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కాగా, పౌరులపై పాక్ ఆర్మీ ఇలాంటి దాడులు చేయడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది సెప్టెంబర్‌లోనూ ఖైబర్ పఖ్తుంఖ్వాపై జరిపిన వైమానిక దాడిలో 30 మంది అమాయక పౌరులు మరణించిన ఘటనలు ఉన్నాయి.

# పశ్చిమాసియాలో ముదిరిన ఉద్రిక్తతలు

**హూతీల దాడిలో ఆరుగురు బలి**

- **బాబ్ అల్-మందేబ్ జలసంధిలో వాణిజ్య నౌకపై క్షిపణుల దాడి.. మృతుల్లో ముగ్గురు పాకిస్తానీలు**
- **టెహ్రాన్ పర్యటనకు పాకిస్తాన్ హోం మంత్రి.. హర్మూజ్ జలసంధిపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు**

బలగం టీవీ,వాషింగ్టన్:



పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ ఉద్రిక్తతలు రోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తున్నాయి. ఇరాన్ మద్దతుగల హూతీ తిరుగుబాటుదారులు 'బాబ్ అల్-మందేబ్' జలసంధిలో ప్రయాణిస్తున్న ఓ వాణిజ్య నౌకపై మూడు బాలిస్టిక్ క్షిపణులతో దాడులకు తెగబడ్డారు. ఈ దాడిలో నౌకలోని నలుగురు క్రూ మెంబర్లు, ఇద్దరు నేషనల్ రెసిస్టెన్స్ ఫోర్స్ సిబ్బంది సహా మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు యెమెన్ అధికారులు ధ్రువీకరించారు.

పాకిస్తాన్ తీవ్ర నిరసన – ఇరాన్‌లో హోం మంత్రి పర్యటన:

హూతీల దాడిలో మరణించిన వారిలో తమ దేశానికి చెందిన ముగ్గురు పౌరులు ఉన్నారని వెల్లడించిన పాకిస్తాన్, ఈ దాడిని తీవ్రంగా ఖండించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రాంతీయ భద్రత, స్థిరత్వంపై చర్చించేందుకు పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల (హోం) మంత్రి ఇరాన్‌లో పర్యటిస్తున్నారు. పశ్చిమాసియాలో తీవ్రమవుతున్న ఘర్షణలను నివారించేందుకు ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంప్రదింపులు జరుగుతున్నట్లు పాక్ విదేశాంగ శాఖ తెలిపింది.

హర్మూజ్ జలసంధిపై ట్రంప్ 'వాల్ ఆఫ్ స్టీల్':

మరొకవైపు, అత్యంత కీలకమైన 'హర్మూజ్ జలసంధి' పూర్తి స్థాయిలో తమ సైనిక నియంత్రణలోనే ఉందని, ఆ సముద్ర మార్గాన్ని తమ అధీనంలోనే ఉంచుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశారు. ఇరాన్ రేవులను అడ్డుకునేందుకు నిర్మించిన నేవల్ బ్లాకేడ్‌ను 'వాల్ ఆఫ్ స్టీల్'గా పేర్కొంటూ, దానిని దాటడం ఇరాన్ వల్ల కాదని వ్యాఖ్యానించారు.

అటు లెబనాన్, సిరియా, గాజా సరిహద్దుల్లోని తమ సైనిక స్థావరాలను, సెక్యూరిటీ జోన్‌ను ఖాళీ చేసేది లేదని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ తేల్చిచెప్పారు.

## కాంగోలో ఎబోలా విశ్వరూపం: చరిత్రలోనే అత్యంత దారుణమైన మహమ్మారిగా మారే ప్రమాదం!

- **హెచ్చరించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) చీఫ్ టెడ్రోస్**
- **2,000 మార్కు దాటిన మృతుల సంఖ్య.. 4,300కు పైగా కేసులు**

బలగం టీవీ,వాషింగ్టన్:

ఆఫ్రికా దేశమైన కాంగో (DRC)లో చెలరేగిన ఎబోలా మహమ్మారి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం వ్యాపిస్తున్న వేగాన్ని బట్టి చూస్తే, ఇది మానవాళి చరిత్రలోనే అత్యంత ఘోరమైన ఎబోలా వ్యాప్తిగా మారే అవకాశముందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ఆందోళన వ్యక్తం చేసింది.చరిత్రను తిరగరాసేలా తీవ్రత: 2014-2016 కాలంలో పశ్చిమ ఆఫ్రికాలో సంభవించి 11,000 మందికి పైగా బలితీసుకున్న అత్యంత దారుణమైన ఎబోలా వ్యాప్తిని కూడా ఇది మించిపోయే ప్రమాదముందని డబ్ల్యూహెచ్‌ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ గెబ్రెయేసస్ మీడియాకు తెలిపారు. వేగంగా వ్యాప్తి: తూర్పు కాంగోలో విజృంభిస్తున్న ఈ రకం ఎబోలా అత్యంత వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటివరకు నమోదైన 4,300కు పైగా కేసుల్లో ఇప్పటికే 2,000 మందికి పైగా బాధితులు మరణించినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి.పరిస్థితి చేయిదాటిపోతుండటంతో కాంగో ప్రభుత్వం, అంతర్జాతీయ ఆరోగ్య బృందాలు వ్యాప్తిని అరికట్టేందుకు అత్యవసర చర్యలు చేపడుతున్నాయి.

# బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు బీసీసీఐ షాక్!

## సెప్టెంబర్‌లో అఫ్గానిస్థాన్‌తో టీమిండియా టీ20 సిరీస్ ఖరారు




- ఢిల్లీ వేదికగా ఆతిథ్యమివ్వనున్న అఫ్గాన్ క్రికెట్ బోర్డు

బలగం టీవీ, ముంబై/న్యూఢిల్లీ

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ)కి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) గట్టి షాకిచ్చింది. రాబోయే సెప్టెంబర్‌లో తమ దేశంలో పర్యటించి సిరీస్ ఆడుతుందని ఆశించిన బంగ్లాదేశ్‌కు తీవ్ర నిరాశే ఎదురైంది. సెప్టెంబర్ నెలలో అఫ్గానిస్థాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఖరారు చేయడం ద్వారా బంగ్లా పర్యటనకు వెళ్లడం లేదని బీసీసీఐ పరోక్షంగా స్పష్టం చేసింది.

ఢిల్లీలోనే అఫ్గాన్‌తో టీ20ల పోరు!

ఈ సిరీస్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు కోరిక మేరకు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానాన్ని తమ హోమ్ గ్రౌండ్‌గా ఎంచుకోగా, అక్కడే మూడు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి.

తొలి టీ20: సెప్టెంబర్ 13
రెండో టీ20: సెప్టెంబర్ 15
మూడో టీ20: సెప్టెంబర్ 19

అఫ్గాన్ క్రికెట్‌కు బీసీసీఐ అండ:

అఫ్గానిస్థాన్ క్రికెట్ అభివృద్ధికి బీసీసీఐ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రెసిడెంట్ మిథున్ మన్హాస్ తెలిపారు. ఆ జట్టు అత్యున్నత స్థాయిలో పోటీపడేందుకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని, పెద్ద జట్లతో ఆడటం ద్వారా వారి ఆటగాళ్లకు వెలకట్టలేని అనుభవం వస్తుందని పేర్కొన్నారు.

భారత్‌లో జరిగే ఈ సిరీస్‌కు బీసీసీఐ పూర్తి స్థాయిలో సహకరిస్తుందని సెక్రటరీ దేవజిత్ సైకియా తెలిపారు. ఇరు జట్ల మధ్య పోటీ మైదానంలో ఆసక్తికరంగా ఉంటుందని, భవిష్యత్తులోనూ మూడు ఫార్మాట్లలో ఈ జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగేలా చూస్తామని ఆయన వెల్లడించారు. గతేడాది జూన్‌లో కూడా ఈ రెండు జట్ల మధ్య ఏకైక టెస్ట్, మూడు వన్డేల సిరీస్ జరిగిన విషయం తెలిసిందే.

## బుమ్రా భవిష్యత్తుపై అనుమానాలు.. టీమిండియాకు బిగ్ షాక్!




- టెస్టు క్రికెట్‌కు స్వస్తి చెప్పే యోచనలో స్టార్ పేసర్?
- శ్రీలంక పర్యటనకు దూరం.. మైదానంలోకి పునరాగమనంపై రాని స్పష్టత

బలగం టీవీ, ముంబై/న్యూఢిల్లీ

టీమిండియా స్టార్ పేసర్, ఫాస్ట్ బౌలింగ్ సంచలనం జస్ప్రీత్ బుమ్రా అంతర్జాతీయ భవిష్యత్తుపై ఆందోళనకర వార్తలు బయటకు వచ్చాయి. వరుస గాయాల బారిన పడుతున్న బుమ్రా లేని భవిష్యత్తు కోసం టీమిండియా యాజమాన్యం ఇప్పటినుంచే సిద్ధమవ్వాల్సి రావచ్చునని కథనాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా సుదీర్ఘ ఫార్మాట్ అయిన టెస్టు క్రికెట్ నుంచి ఆయన తప్పుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

శ్రీలంక పర్యటనకు దూరం:

ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా బుమ్రా మోకాలి గాయానికి గురయ్యాడు. దీంతో ఆయన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం శ్రీలంక పర్యటనకు వెళ్లే భారత జట్టుకు దూరమయ్యాడు. బెంగళూరులోని బీసీసీఐ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' (CoE) వైద్య బృందం ఆయన కోలుకునే ప్రక్రియను నిశితంగా పరిశీలిస్తోందని, మైదానంలోకి తిరిగి ఎప్పుడు అడుగుపెడతాడనే దానిపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత (టైమ్‌లైన్) ఇవ్వలేదని బోర్డు వర్గాలు తెలిపాయి.

2027 వన్డే ప్రపంచకప్‌పైనే దృష్టి?

2027లో జరగనున్న వన్డే ప్రపంచకప్ సమీపిస్తుండటంతో, బుమ్రా సేవలను ఎక్కువగా వన్డే ఫార్మాట్‌కే పరిమితం చేయాలని టీమిండియా భావిస్తోంది. రాబోయే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (WTC) ఫైనల్ రేసులో భారత్ ఉన్నప్పటికీ, టెస్టుల్లో ఆయన స్థానాన్ని భర్తీ చేయడం మేనేజ్‌మెంట్‌కు పెద్ద సవాలుగా మారనుంది. శ్రీలంక పర్యటనలో మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, ఆకిబ్ నబీ దార్‌లతో కూడిన పేస్ విభాగం బాధ్యతలను మోయనుంది.

## భారత్‌తో తొలి టెస్టుకు శ్రీలంక జట్టు ప్రకటన!

- 16 మంది సభ్యులతో జట్టును ప్రకటించిన బోర్డు.. సారథిగా ధనంజయ డిసిల్వా
- మూడేళ్ల తర్వాత డిక్వెల్లా రీఎంట్రీ.. నలుగురు అనామకులకు చోటు

బలగం టీవీ, కొలంబో

ఆగస్టు 15 నుంచి గాలే వేదికగా భారత జట్టుతో జరగనున్న తొలి టెస్ట్ మ్యాచ్ కోసం 16 మంది సభ్యులతో కూడిన జట్టును శ్రీలంక క్రికెట్ బోర్డు (SLC) ప్రకటించింది. ధనంజయ డిసిల్వా సారథ్యం వహించనుండగా, ఆల్‌రౌండర్ కమిందు మెండిస్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

గాయాల బెడద.. డిక్వెల్లా రీఎంట్రీ:

గాయాల కారణంగా శ్రీలంక తమ కీలక ఆటగాళ్లను కోల్పోయింది. తొడ కండరాల గాయంతో కుశాల్ మెండిస్, మణికట్టు సర్జరీ కారణంగా ఓపెనర్ పాతుమ్ నిస్సంక ఈ సిరీస్‌కు దూరమయ్యారు. దీంతో 2023 తర్వాత వికెట్ కీపర్ బ్యాటర్ నిరోషన్ డిక్వెల్లా సుదీర్ఘ విరామం ముగించుకుని తిరిగి జట్టులోకి వచ్చాడు.

కొత్త ముఖాలకు అవకాశం:

ఈ సిరీస్ ద్వారా ముగ్గురు అనామక ఆటగాళ్లకు శ్రీలంక టెస్ట్ జట్టు పిలుపు దక్కింది. ఆఫ్‌స్పిన్ ఆల్‌రౌండర్ కేశర నువంతతో పాటు బ్యాటర్లు పాసిందు సూర్యబండార, సోనాల్ దినుషా తొలిసారి టెస్టు జట్టుకు ఎంపికయ్యారు. ఇటీవల భారత్-ఏ పై, ప్రాక్టీస్ మ్యాచ్‌లో కేశర నువంత వికెట్లతో మెరిసి సెలెక్టర్లను ఆకట్టుకున్నాడు.



## 2027 వన్డే ప్రపంచకప్‌పై మహమ్మద్ షమీ కన్ను!

- మళ్లీ భారత్ తరపున ఆడటమే లక్ష్యమంటున్న స్టార్ పేసర్
- షమీ అనుభవానికి చోటివ్వాలంటున్న మాజీ దిగ్గజం జహీర్ ఖాన్

బలగం టీవీ, ముంబై/న్యూఢిల్లీ

దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియాల ఉమ్మడి ఆతిథ్యంలో జరగనున్న 2027 ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో భారత్ తరఫున ఎలాగైనా బరిలోకి దిగాలని సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ గట్టి పట్టుదలతో ఉన్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత భారత్ తరఫున టీమిండియా మ్యాచ్‌లు ఆడనప్పటికీ, మరోసారి జాతీయ జట్టు జెర్సీని ధరించి ప్రపంచకప్‌లో మెరవాలనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాడు.

అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్ వంటి యువ వేగపంథా బౌలర్లపై దృష్టి సారించినప్పటికీ, వన్డే వరల్డ్ కప్‌లలో షమీకున్న అద్భుతమైన ట్రాక్ రికార్డ్‌ను పూర్తిగా పక్కన పెట్టలేమని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.

డొమెస్టిక్ ఫామ్‌తో సత్తా చాటుతున్న షమీ:

గత దేశవాళీ సీజన్‌లో షమీ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. రంజీ ట్రోఫీలో 7 మ్యాచ్‌ల్లో 37 వికెట్లు, విజయ్ హజారే ట్రోఫీలో 7 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసి తన బౌలింగ్ లయ తగ్గలేదని నిరూపించుకున్నాడు. దక్షిణాఫ్రికాలోని పేస్, బౌన్స్ ఉండే వికెట్లపై షమీ అనుభవం ఎంతో కీలకమని ఆయన బాల్య కోచ్ మహమ్మద్ బద్రుద్దీన్ వ్యాఖ్యానించారు. క్రికెటర్లకు సుదీర్ఘ స్పెల్స్ వేసేందుకు మైదానంలో పరుగు, స్టామినా అవసరమని, జిమ్‌ల కన్నా గ్రౌండ్ ప్రాక్టీసే ముఖ్యమని బద్రుద్దీన్ పేర్కొన్నారు.

షమీకి జహీర్ ఖాన్ మద్దతు:

టీమిండియా మాజీ స్పీడ్‌స్టర్ జహీర్ ఖాన్ కూడా షమీకి మద్దతుగా నిలిచాడు. 2027 ప్రపంచకప్ రేసులో షమీని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. గాయాలు వేగపంథా బౌలర్ల జీవితంలో భాగమని, దేశవాళీ మ్యాచ్‌ల్లో నిలకడగా రాణించి బంతితోనే సమాధానం చెప్పాలని 36 ఏళ్ల షమీకి జహీర్ సూచించాడు.

జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, ప్రిన్స్ యాదవ్ వంటి పేసర్లు గాయాలతో బాధపడుతున్న ప్రస్తుత తరుణంలో, రాబోయే దులీప్ ట్రోఫీలో షమీ కనబరిచే ప్రదర్శనే ఆయన మళ్లీ భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చే విషయాన్ని ఖరారు చేయనుంది.






## ఒక్కటైన రొనాల్డో - జార్జినా!

- పదేళ్ల ప్రేమ బంధానికి వివాహ ముద్ర.. లిస్బన్‌లో సన్నిహితుల మధ్య ఘనంగా పెళ్లి
- ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పిక్ షేర్ చేసిన పోర్చుగల్ దిగ్గజం.. గంటల్లోనే 1.5 కోట్లకు పైగా లైక్‌లు!

బలగం టీవీ, లిస్బన్/హైదరాబాద్

ఫుట్‌బాల్ ప్రపంచంలో సరికొత్త శకానికి నాంది పడింది. దిగ్గజ ఫుట్‌బాలర్, పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో తన సుదీర్ఘకాల ప్రేయసి, మోడల్ జార్జినా రోడ్రిగ్స్‌తో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. గత పదేళ్లుగా సహజీవనం (డేటింగ్) చేస్తున్న ఈ జంట, మంగళవారం అత్యంత వైభవంగా పెళ్లి చేసుకున్నారు. ఈ విషయాన్ని రొనాల్డో స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

పోర్చుగల్ రాజధాని లిస్బన్‌కు సమీపంలోని కాస్కైస్ నగరంలో ఈ వేడుక అత్యంత వర్ణరంజితంగా జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలోనే ఈ వివాహ క్రతువు పూర్తయినట్లు తెలుస్తోంది. ఈ వేడుకకు రొనాల్డో ఐదుగురు పిల్లలు కూడా హాజరై సందడి చేశారు.

పెళ్లి అనంతరం రొనాల్డో తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జార్జినాతో ఉన్న ఫొటోను షేర్ చేశారు. ఒకరి చేతిని మరొకరు పట్టుకుని ఉన్న ఈ ఫొటోలో ఇద్దరి చేతులకు వివాహ ఉంగరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 'సీ లవ్ సింబల్ జీ' (C □ G) అంటూ క్రిస్టియానో, జార్జినా పేర్లలోని తొలి అక్షరాలతో చిన్న క్యాప్షన్ ఇచ్చారు. పోస్ట్ చేసిన ఏడు గంటల్లోనే ఏకంగా 15.9 మిలియన్ల (1.59 కోట్లు) లైకులు రావడం విశేషం.

సేల్స్ అసిస్టెంట్ నుంచి లైఫ్ పార్ట్‌నర్ వరకు..

రొనాల్డో-జార్జినాల ప్రేమ ప్రయాణం ఎంతో ఆసక్తికరం. 2016లో మాడ్రిడ్‌లోని 'గూచీ' బ్రాండెడ్ స్టోర్‌లో అర్జెంటీనా-స్పానిష్ మోడల్ జార్జినాను రొనాల్డో తొలిసారి కలిశాడు. ఆ సమయంలో ఆమె ఆ స్టోర్‌లో సేల్స్ అసిస్టెంట్‌గా పనిచేస్తోంది. తొలి చూపులోనే మొదలైన పరిచయం కొద్దిరోజులకే గాఢమైన ప్రేమగా మారింది.ఈ జంటకు ప్రస్తుతం ఐదుగురు పిల్లలు ఉన్నారు. కాగా, రొనాల్డో పెద్ద కుమారుడు జూనియర్ క్రిస్టియానో 2010లో జన్మించాడు. అయితే అతని తల్లి వివరాలను రొనాల్డో ఇప్పటివరకు రహస్యంగానే ఉంచారు. గతేడాది ఆగస్టు 12న జార్జినాకు ఖరీదైన వజ్రపు ఉంగరంతో రొనాల్డో ప్రపోజ్ చేసి ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. సరిగ్గా ఏడాది తర్వాత అదే తేదీన పెళ్లి చేసుకోవడం గమనార్హం.

కన్నీళ్లతో ముగిసిన ఆఖరి ప్రపంచకప్!

వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన రొనాల్డో, ఇటీవలే తన సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్‌లో ఒక భావోద్వేగ ఘట్టాన్ని ముగించాడు. 2026 ఫిఫా ప్రపంచకప్‌లో పోర్చుగల్‌కు ప్రాతినిధ్యం వహించిన 41 ఏళ్ల రొనాల్డో, టోర్నీ ప్రారంభానికి ముందే ఇది తనకు చివరి ప్రపంచకప్ అని ప్రకటించాడు.

## ఒలింపియన్ సుశీల్ కుమార్‌కు బెయిల్ నిరాకరణ

- సాగర్ ధంకర్ హత్య కేసులో డిస్మిస్ చేసిన ఢిల్లీ హైకోర్టు
- నేరం తీవ్రత, సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశముందని వ్యాఖ్య

బలగం టీవీ, న్యూఢిల్లీ

మాజీ జూనియర్ జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్ సాగర్ ధంకర్ హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న భారత ఒలింపిక్ రెజ్లర్ సుశీల్ కుమార్‌కు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సుశీల్ దాఖలు చేసుకున్న బెయిల్ దరఖాస్తును హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పురుషేంద్ర కుమార్ ఆగస్టు 6వ తేదీన డిస్మిస్ చేస్తూ తీర్పునిచ్చారు.

ముందుస్తు ప్లాన్ ప్రకారమే హత్య!

ఈ కేసులో సుశీల్ కుమార్ తీవ్రమైన నేరానికి పాల్పడినట్లు జడ్జి తన తీర్పులో స్పష్టం చేశారు. హత్యను ముందస్తు ప్లాన్ ప్రకారమే చేశారని, దానికి సంబంధించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకోవడమే కాకుండా వీడియో ఆధారాలు కూడా లభ్యమయ్యాయని తెలిపారు. అరెస్టుకు ముందు సుశీల్ ప్రవర్తన, నేరం తీవ్రత మరియు సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశాలను దృష్టిలో ఉంచుకునే బెయిల్‌ను నిరాకరిస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. కాగా, గతంలో సుప్రీంకోర్టు కూడా ఇదే తరహా అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. సుశీల్ కుమార్ బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ పోలీసులతో పాటు బాధిత రెజ్లర్ సాగర్ ధంకర్ తండ్రి కూడా తీవ్రంగా వ్యతిరేకించారు.





## ఇన్‌స్టాగ్రామ్ రీల్‌తో అదరగొట్టిన తిలక్ వర్మ!

- యాక్టింగ్ స్కిల్స్‌తో నెటిజన్లను ఆకట్టుకున్న తెలుగు తేజం
- ఆగస్టు 23 నుంచి జరగనున్న దులీప్ ట్రోఫీలో సౌత్ జోన్ కెప్టెన్‌గా బాధ్యతలు

బలగం టీవీ, హైదరాబాద్

అంతర్జాతీయ క్రికెట్‌కు తాత్కాలిక విరామం లభించడంతో టీమిండియా స్టార్ బ్యాటర్, తెలుగు తేజం తిలక్ వర్మ కుటుంబ సభ్యులు, స్నేహితులతో సరదాగా గడుపుతున్నాడు. భారత్‌కు ప్రస్తుతానికి టీ20 మ్యాచ్‌లు లేకపోవడంతో లభించిన ఈ ఖాళీ సమయాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నాడు.

రీల్‌లో 'జీవించేసిన' తిలక్!

ఈ విరామంలో తిలక్ వర్మ తనలోని నటన ప్రతిభను బయటకు తీశాడు. ప్రముఖ ఇన్‌స్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్ రీనుతో కలిసి ఓ ఆసక్తికరమైన రీల్‌లో నటించి అలరించాడు. "తన కొడుకు కంటే ఎక్కువ సంపాదించే చుట్టాల అబ్బాయిని చూసి అసూయపడే ఆంటీ" అనే కాన్సెప్ట్‌తో ఈ వీడియోను రూపొందించారు. ఇందులో రీను అసూయపడే ఆంటీగా కనిపిస్తే, తిలక్ వర్మ బాగా సంపాదించే కుర్రాడిలా తన అద్భుతమైన హావభావాలతో అలరించాడు.

ఈ రీల్‌కు సోషల్ మీడియాలో నెటిజన్ల నుంచి విశేష స్పందన లభిస్తోంది. తిలక్‌లోని యాక్టింగ్ స్కిల్స్ చూసిన అభిమానులు "క్రికెట్ రిటైర్మెంట్ తర్వాత సినిమాల్లో మంచి భవిష్యత్తు ఉంటుంది" అంటూ సరదాగా కామెంట్లు చేస్తున్నారు.

దులీప్ ట్రోఫీకి సమరసన్నాహం:

ప్రస్తుతం భారత టీ20 జట్టు వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్న తిలక్ వర్మ, కేవలం ఒక్క ఫార్మాట్‌కే పరిమితం కాకుండా మూడు ఫార్మాట్లలోనూ స్థానం సంపాదించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ఆగస్ట్ 23 నుంచి సెప్టెంబర్ 10 వరకు జరగనున్న ప్రతిష్టాత్మక 'దులీప్ ట్రోఫీ'లో సౌత్ జోన్ జట్టుకు తిలక్ వర్మ సారథ్యం వహించనున్నాడు.

## ఫెడెక్స్‌కప్ ప్లేఆఫ్స్‌లో భారత సంతతి నలుగురి చారిత్రక ప్రస్థానం

బలగం టీవీ, హైదరాబాద్

పీజీఏ టూర్ చరిత్రలో అరుదైన ఘట్టానికి రంగం సిద్ధమైంది. భారత సంతతికి చెందిన అక్షయ్ భాటియా, ఆరోన్ రాయ్, సహిత్ థీగాలా, కెనడాకు చెందిన రూకీ సుదర్శన్ యెల్లమరాజు 2026 ఫెడెక్స్‌కప్ ప్లేఆఫ్స్‌లో బరిలోకి దిగనున్నారు. పీజీఏ టూర్ చరిత్రలో తొలిసారిగా భారత మూలాలున్న నలుగురు ఆటగాళ్లు ఒకేసారి ప్లేఆఫ్స్‌లో పోటీ పడనున్నారు.గురువారం టీపీసీ సౌత్‌విండ్‌లో ప్రారంభమయ్యే 2 కోట్ల డాలర్ల ఫెడెక్స్ సెయింట్ జూడ్ ఛాంపియన్‌షిప్‌లో 70 మంది ఆటగాళ్లతో కూడిన బలమైన ఫీల్డ్‌లో ఈ నలుగురూ పోటీ పడనున్నారు. తదుపరి దశ బీఎండబ్ల్యూ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించాలంటే ఈ వారం ముగిసే సమయానికి ఫెడెక్స్‌కప్ పాయింట్ల పట్టికలో టాప్-50లో నిలవాలి. ఆ తర్వాత టూర్ ఛాంపియన్‌షిప్‌కు టాప్-30 ఆటగాళ్లు మాత్రమే అర్హత సాధిస్తారు. ప్రపంచ నంబర్‌వన్ స్కాటీ షెఫ్లర్, రోరీ మెక్ఇల్రాయ్‌లపై ప్రధాన దృష్టి ఉన్నప్పటికీ 70 మంది అగ్రశ్రేణి ఆటగాళ్లు బరిలో ఉండటంతో ఎవరి రోజు వారిదేననే పరిస్థితి నెలకొంది.

# 4న వస్తోన్న క్రైమ్ థ్రిల్లర్ మీర్జాపూర్ మూవీ




భారతీయ ఓటీటీ చరిత్రలో సంచలనం సృష్టించడంతో పాటు అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించేందుకు సిద్ధమైంది. అమెజాన్ ఎమ్‌జీఎం స్టూడియోస్ మరియు ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై రితేష్ సిధ్వాని, ఫర్హాన్ అక్తర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. ఈ చిత్రానికి గుర్‌మీత్ సింగ్ దర్శకత్వం వహిస్తుండగా, సిరీస్‌లో అదరగొట్టిన ప్రధాన నటీనటులందరూ మళ్లీ పెద్ద తెరపై తమ విశ్వరూపం చూపించడానికి వస్తున్నారు. 'సింహాసనం అనేది రాజకీయాల ద్వారా రాదు, అలా అని వంశపారంపర్యంగానూ రాదు? కేవలం బాహుబలం ఉంటేనే సింహాసనం దక్కుతుంది అనే పవర్‌ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ఆకట్టుకుంటుంది. ఓటీటీలో వెబ్ సిరీస్‌గా ప్రేక్షకులను అలరించిన ఈ నేర ప్రపంచాన్ని, మరింత భారీ హంగులతో, అత్యున్నత నిర్మాణ విలువలతో వెండితెర కోసం మలిచారు. గతంలో సిరీస్‌లో మరణించినట్లు చూపించిన మున్నా భయ్యా (దివ్యేందు) పాత్ర ఈ చిత్రంలో మళ్లీ రీఎంట్రీ ఇస్తుండటం అభిమానులకు అసలైన విందుగా మారనుంది. ఇక మిర్జాపూర్ సింహాసనం కోసం జరిగే పోరులో కాలీన్ భయ్యా (పంకజ్ త్రిపాఠి), గుడ్డూ పండిట్ (అలీ ఫజల్) మరియు మున్నా భయ్యా మధ్య జరిగే రక్తపాతంతో కూడిన పోరాటం ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, దివ్యేందులతో పాటు శ్వేతా త్రిపాఠి, రసికా దుగ్గల్, అభిషేక్ బెనర్జీ, జితేంద్ర కుమార్, రవి కిషన్ మరియు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# CINEMA



## ఇక సినిమాల్లో అవకాశాలు రావనుకున్నా

**నటి సమంత**

నటి సమంత 'మా ఇంటి బంగారం'తో విజయాన్ని సొంతం చేసుకున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. యాక్షన్ సినిమాల్లో నటించడం అంత సులభమైన విషయం కాదన్నారు. సొంతంగా సినిమాలు నిర్మించడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నిర్మాణ రంగం తనకిచ్చిన సృజనాత్మక స్వేచ్ఛ.. నటన ఇవ్వలేదని తెలిపారు. మయోసైటిస్ వచ్చిందని తెలిసినప్పుడు ఓ ఆలోచన నన్ను కలవరపెట్టింది. ఇక సినిమాలోకి తీసుకోవడానికి నిర్మాతలు ఆలోచిస్తారేమోనని భయపడ్డాను. కానీ, ఇప్పుడు నేనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి సినిమాలు నిర్మిస్తున్నాను. వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాను. చిత్ర పరిశ్రమలో కొనసాగుతూనే కెమెరా ముందు కాకుండా వెనక కూడా నాకు నచ్చిన పనులు చేస్తున్నాను' అని అన్నారు. యాక్షన్ పాత్రల గురించి సమంత మాట్లాడుతూ, 'ది ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ బన్నీ సిరీస్‌లలో నేను చేసిన యాక్షన్ సీన్లకు మంచి స్పందన రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అమ్మాయిలు యాక్షన్ సన్నివేశాలు చేస్తే ప్రేక్షకులు అంత సులభంగా అంగీకరించరు. ఆ ధోరణిని తీసివేయాలను కుంటున్నా. హీరోయిన్స్ కూడా అన్ని చేయగలరని నిరూపించాలని అనుకుంటున్నా. సినిమాలో దెబ్బలు తింటూ, ఫైట్స్ చేయడం నాకెంతో ఉత్సాహాన్నిస్తుందని పేర్కొన్నారు.




# మళయాళంలోనూ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణీ వసంత్





కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చి, సౌత్ ఇండియా మొత్తాన్ని తన నటనతో, క్యూట్ లుక్స్‌తో ఆకట్టుకుంటోంది రుక్మిణీ వసంత్. ఇప్పటికే కన్నడ, తమిళం, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఈ భామ ఇప్పుడు మలయాళ చిత్రసీమలోకి అడుగుపెడుతోంది. మలయాళ స్టార్ హీరో నివిన్ పౌలీ సరసన కథానాయికగా రుక్మిణి ఎంపికైంది. 'జయ జయ జయ జయ హే' వంటి సెన్సేషనల్ హిట్‌ను అందించిన దర్శకుడు నషిద్ ఫామి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఒక్క మలయాళం మాత్రమే కాదు ప్రస్తుతం సౌత్ లోని బడా ప్రాజెక్టులన్నీ రుక్మిణీ వసంత్ డైరీలోనే ఉన్నాయి. రాకింగ్ స్టార్ యశ్ హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం 'టాక్సిక్' లో రుక్మిణి కీలక పాత్ర పోషిస్తోంది. దీనికి తోడు టాలీవుడ్‌లో యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న 'డ్రాగన్' మూవీలోనూ రుక్మిణి కథానాయికగా నటిస్తోంది. ఈ బ్యాక్-టు-బ్యాక్ పాన్ ఇండియా ప్రాజెక్టులతో రుక్మిణీ వసంత్ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఇదిలా ఉంటే ఇప్పుడు టాలీవుడ్ వర్గాల్లో మరో మైండ్ బ్లోయింగ్ న్యూస్ హల్‌చల్ చేస్తోంది. రామ్ చరణ్, డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వస్తోన్న మోస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ లో కథానాయికగా రుక్మిణీ వసంత్ పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఇది గనుక అధికారికంగా ఖరారైతే రామ్ చరణ్ ? రుక్మిణీల ఫస్ట్ కాంబినేషన్‌గా ఇది సరికొత్త రికార్డులను క్రియేట్ చేయడం ఖాయం. భాషతో సంబంధం లేకుండా లక్కీ చార్మ్‌గా మారిన రుక్మిణీ వసంత్ రాబోయే రోజుల్లో సౌత్ లేడీ సూపర్ స్టార్‌గా నిలిచినా ఆశ్చర్యం లేదంటున్నారు సినీ విశ్లేషకులు.

# గతంలో జరిగిన తప్పులకు క్షమించండి

**డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌లో జానీమాస్టర్**



తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్, డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుకలో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో ఫిల్మ్ ఛాంబర్, ఫెడరేషన్‌తో తలెత్తిన విభేదాలు మరియు వివాదాల పట్ల జానీ మాస్టర్ బహిరంగంగా క్షమాపణలు కోరారు. గత కాలపు పొరపాట్లను పక్కనపెట్టి మళ్లీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించుకున్నామని, కొంతకాలం అసోసియేషన్‌కు దూరంగా ఉన్నప్పటికీ మళ్లీ అందరితో కలిసి పనిచేసేందుకు వచ్చానని ఆయన స్పష్టం చేశారు. ఇకపై అందరం ఒకే కుటుంబంలా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిర్మాతలు ఇచ్చే పారితోషికాలు డ్యాన్సర్లకు పూర్తిగా అందడం లేదనే తీవ్ర ఆవేదనతోనే గతంలో తాను మాట్లాడాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. ఇదే అంశంపై మెగాస్టార్ చిరంజీవిని కలిసినప్పుడు, ఆయన ఎంతో సానుకూలంగా స్పందించి సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో తన మాటల ద్వారా ఎవరికైనా మనస్తాపం కలిగి ఉంటే, లేదా తెలిసీ తెలియక ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే పెద్ద మనసుతో క్షమించాలని ఇండస్ట్రీ పెద్దలను జానీ మాస్టర్ కోరారు. తండ్రి కోప్పడినా చివరికి పిల్లలను దగ్గరకు తీసుకున్నట్లే, సినీ పరిశ్రమ పెద్దలు మరియు నిర్మాతల మండలి డ్యాన్సర్ల అసోసియేషన్‌ను కలుపుకొని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అసభ్యకరమైన పోస్టులు తొలగించండి



**జాన్వీ కపూర్ పిటిషన్‌పై కోర్టు ఆదేశం**



ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, ఎఐ ద్వారా సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలను ప్రచారం చేస్తున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనూప్ జైరామ్ భంభాని కీలక ఆదేశాలు జారీ చేశారు. అసభ్యకరంగా ఉన్న కంటెంట్‌ను, అలాగే ఎవరైనా ఆమె పేరును వాణిజ్యపరంగా దుర్వినియోగం చేస్తుంటే ఆ పోస్టులను తక్షణమే తొలగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. పర్సనాలిటీ రైట్స్ అనే భావనకు ఒక సరైన హద్దు ఉండాలని, సెలబ్రిటీల హక్కులను రక్షించడంతోపాటు భావప్రకటన స్వేచ్ఛను కూడా సమతుల్యం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అన్ని ఫ్యాన్ పేజీలపై ఒకేసారి నిషేధం విధించలేమని కోర్టు పేర్కొంది. కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం లేదా డబ్బు సంపాదనే లక్ష్యంగా ఎవరైనా ఆమె పేరును వాడుకుంటేనే కచ్చితంగా చర్యలు తీసుకోవచ్చునని, అయితే అన్ని ఫ్యాన్ పేజీలను నేరపూరితమైనవిగా పరిగణించలేమని తెలిపారు. కొందరు వ్యంగ్యంగా లేదా విమర్శనాత్మక ధోరణిలో కూడా పోస్టులు చేసే అవకాశం ఉందని న్యాయమూర్తి గుర్తుచేశారు. ఈ కేసులో మెటా తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ తరఫున ఇప్పటికే 4,000కు పైగా యూఆర్‌ఎల్‌లను సమర్పించారని, అయితే ఆ కంటెంట్ అంతా ఒకేలా అభ్యంతరకరంగా లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో, ఆరోపణలు ఎదుర్కొంటున్న కంటెంట్‌ను స్పష్టమైన వర్గాలుగా విభజించి తదుపరి విచారణకు కోర్టు ముందుంచాలని పిటిషనర్ తరఫు న్యాయవాదిని న్యాయమూర్తి ఆదేశించారు. గతంలో కూడా పలువురు ప్రముఖ నటీనటులు, క్రీడాకారులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.